




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 322 | మంగళవారం 7 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 322 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 7 TUESDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00


## సాంకేతిక పరిజ్ఞానాన్ని మత్స్యకారులు అందిపుచ్చుకునేలా చూడాలి:జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 06 : మత్స్య సంపద, ఆక్వా రంగం ద్వారా జిల్లా వార్షికాదాయం 12 శాతం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విజన్ బాపట్ల-2,047 అమలు ప్రణాళికపై 12 శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. కోస్తా తీర ప్రాంతంలో మత్స్య సంపదకు విస్తారమైన వనరులు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మత్స్యకారులు అందిపుచ్చుకునేలా చూడాలన్నారు. ప్రతి మత్స్యకారుడికి, ఆక్వా రైతులకు తప్పనిసరిగా బీమా వర్తింప చేయాలన్నారు. నిజాంపట్నం ఓడరేవు విస్తరణ పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. చీరాల వాడరేవు నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ప్రతిపాదనలు త్వరగా పంపాలన్నారు. 289 ఫిషింగ్ టూల్స్ జిల్లాకు మంజూరు కాగా, 15 మంది మత్స్యకారులకు పంపిణీ జరిగాయని, మిగిలినవి మత్స్యకారులకు అందించాలన్నారు. 10,050 మత్స్యకారులకు వేట నిషేధిత సమయంలో పరిహారం అందించడానికి శరవేగంగా సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం 35,380 ఎకరాలలో 32,092 రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తున్నారన్నారు. వారికి మార్కెట్ సౌకర్యం కల్పించేలా ఆన్లైన్ లో పోర్టల్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సాధారణ వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయం విస్తరణ మరింత పెరగాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పంటల సాగులో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు జారీచేసి రుణ సదుపాయం కల్పించాలన్నారు. 6,03,300 మెట్రిక్ టన్నుల పాలు ప్రతి ఏటా ఉత్పత్తి జరుగుతుండగా మరింత పెరగడానికి ప్రణాళికలు రూపొందించి లక్ష్యాలు చేరుకోవాలన్నారు. 775 గోకులాల నిర్మాణ లక్ష్యంలో 211 మాత్రమే పూర్తి కావడం ఏమిటని ప్రశ్నించారు. అడిగేదెల విస్తరణకు అధికారులు సహకరించాలన్నారు. ధాన్యం సేకరణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగదు చెల్లింపులలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. యంత్రాల పరిశీలనపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. సహకార శాఖ ద్వారా నిర్మిస్తున్న గోదాములు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే నిర్మించినవి సొసైటీలకు అప్పగించగా, మిగిలినవి అప్పగించేలా చూడాలన్నారు. జన ఔషధ కేంద్రాలు నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. బీచ్ ల అభివృద్ధితో పర్యాటక ప్రాంతాలు మరింత ప్రాచుర్యం పొందుతాయని కలెక్టర్ అన్నారు. వాడరేవు నుంచి సూర్యలంక వరకు రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మౌలిక వసతుల కల్పనతో పర్యాటక ప్రాంతం మరింతగా పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. పర్యాటకులకు సురక్షితమైన బీచ్ గా ఉండేలా చర్యలు తీసుకోవాలని, దుస్తుల మార్చుకోవడానికి, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు జిల్లాలోని 313 పరిశ్రమలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిబంధన మేరకు నడుస్తున్నాయా లేదా పరిశీలించాలన్నారు. ప్లాస్టిక్ ఉద్గారాల వాడకాలను తగ్గించడానికి యంత్రాంగం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. భవన నిర్మాణ రంగంలోని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు జారీచేయాలని కార్మిక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలు, అసంఘటిత రంగాలలో తనిఖీలు నిర్వహించి కార్మికులకు కనీస వేతనం అమలయ్యేలా చూడాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన చోట కేసులు నమోదు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలలో ఉత్తీర్ణత శాతం మరింత పెరగడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల మరమ్మతులు త్వరగా చేపట్టాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రతి వారంలో వైద్య పరీక్షలు జరగాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆయా వర్గాలకు అందేలా చూడాలన్నారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను లబ్ధిదారుల పంపిణీ చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, 12 శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల మృతి... పరిహారం ప్రకటించిన పవన్ కళ్యాణ్



అమరావతి: 'గేమ్ ఛేంజర్' ఈవెంట్‌కు హాజరై తిరిగి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఇద్దరు అభిమానుల కుటు ంబాలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిహారం ప్రకటించారు. జనసేన తరపున రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ ఘటనపై ఆయనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన కాకినాడ-రాజమండ్రి రోడ్డును గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. పాడైపోయిన రోడ్డును కొంతకాలంగా బాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొని తిరిగి ఇళ్లకు వెళుతున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ, తోకాడ చరణ్ ప్రమాదవశాత్తు మృతిచెందడం బాధించిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇళ్లకు సురక్షితంగా వెళ్లాలని ఈవెంట్‌లో ఒకటికి రెండుసార్లు తాను చెప్పినట్లు పవన్ గుర్తు చేశారు. ఈ ప్రమాదం తనను ఎంతో బాధించిందన్నారు. జనసేన తరపున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించిన డిప్యూటీ సీఎం... ప్రభుత్వం తరపున కూడా తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. అలాగే ఇక నుంచి పిఠాపురం నియోజకవర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## ఇదేమీ కొత్త వైరస్ కాదని నిపుణులు చెబుతున్నారు: జేపీ నడ్డా



న్యూఢిల్లీ : ఇతర దేశాల్లో అలజడి సృష్టిస్తున్న హెచ్ ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమా వైరస్) భారత్ లోనూ ఉనికిని చాటుకోవడం పట్ల కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా స్పందించారు. హెచ్ఎ ంపీవీ వైరస్ పై ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదని అన్నారు. ఇదేమీ కొత్త వైరస్ కాదని నిపుణులు చెబుతున్నారని వెల్లడించారు. 2001లోనే హెచ్‌ఎంపీవీ వైరస్ ను గుర్తించారని వివరించారు. అయినప్పటికీ, ఈ వైరస్ పట్ల అప్రమత్తంగానే ఉన్నామని నడ్డా స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ హెచ్‌ఎంపీవీ వైరస్ అంశాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కూడా పరిశీలిస్తోందని తెలిపారు. దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులపై ఐసీఎంఆర్ సమీక్షిస్తోందని అన్నారు. చైనా సహా పొరుగు దేశాల్లో పరిస్థితిని గమనిస్తున్నామని నడ్డా చెప్పారు.

## అగ్ని ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి:బాదిత కుటుంభానికి ఆర్దిక చేయూత





రాయల్ జర్నలిజం (పర్చూరు) జనవరి 06 : పర్చూరులో సోమవారం జరిగిన అగ్నిప్రమాదం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో దాసరి వెంక టేశ్వర్లు కుమార్తెలు నాగమణి, మాధవీ లత , మృతి చెందడం చాలా బాధాకర మన్నారు. ఈ ఘటన తనను కలచి వేసిం దన్నారు. చికిత్స పొందుతున్న వెంకటేశ్వర సతీమణి లక్ష్మీరాజ్యం త్వరగా కోలు కోవాలని భగవం తుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి అండగా ఉంటానని ఏలూరి భరోసాకల్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పర్చూరు టీడీపీ నాయకులు, ఎం.ఆర్.ఓ బ్రహ్మయ్య, డిప్యుటీ తాహసీల్దార్ సుధరాణి లు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తరపున రు.25వేల రూపాయిల ఆర్థిక సహాయాన్ని అగ్ని ప్రమాద బాదిత కుటుంబానికి అందజేశారు.

## ఎస్.ఇ.ఇ.డి.ఎ.పి అధ్వర్యంలో పారిశ్రామిక రంగంలో ఉచిత శిక్షణ తో పాటు స్వయం ఉపాధి

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 06 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్.ఇ.ఇ.డి.ఎ.పి అధ్వర్యంలో పారిశ్రామిక రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి మరియు ఇతర రంగాలలో 3 నెలల నాణ్యమైన రెసిడెన్షియల్ ఉచిత శిక్షణకు మైనారిటీలకు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు, పార్సీలు మరియు జైనులు) చెందిన యువతీ యువకుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. ఎస్.ఇ.ఇ.డి.ఎ.పి ద్వారా పారిశ్రామిక రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి మరియు ఇతర రంగాలలో 3 నెలల నాణ్యమైన రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. సంఘటిత రంగాలలో ఉపాధి అవకాశాలను అందించడానికి మరియు అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా పారిశ్రామిక వేత్తలు లేదా స్వయం ఉపాధిని సృష్టించడానికి పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలతో మైనారిటీ యువతకు శిక్షణ ఇవ్వనున్నారు. దరఖాస్తు దారుని వయోపరిమితి వయస్సు 18 నుండి 35 సం" లోపు ఉండవలెను. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., డిగ్రీ, బి.టెక్. లేదా ఏదేని. ఉచిత శిక్షణలో రవాణా, కెరీర్ కౌన్సిలింగ్, యూనిఫారం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, ఎన్.ఎస్.డి.సి సర్టిఫికేషన్, ఉద్యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున జిల్లా లోని మైనారిటీ వర్గాలకు చెందిన యువతీ యువకులు తమ బయో డేటా మరియు విద్యార్హతలు జతపరచి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, గుంటూరు జిల్లా వారికి పంపవలసినదిగా మరియు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోనవలసినదిగా కోరడమైనది. కార్యాలయ చిరునామా కార్యనిర్వాహక సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, 2వ అంతస్తు, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా, కన్నవరితోట బ్రాంచ్ పైన, నగరంపాలెం, గుంటూరు వారికి పంపవలెను. పూర్తి వివరముల కొరకు ఫోన్ 9704310808, 0866-2571125,, నంబర్ లలో సంప్రదించవలెనని గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ రోషన్ జమీర్ బాషా ఓ ప్రకటనలో తెలియజేశారు.

## సంక్రాంతికి చంద్రబాబుకు సాయిరెడ్డి స్పెషల్ రిక్వెస్ట్



అమరావతి: సంక్రాంతి పండుగ సమీపిస్తుంది. సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వెళ్లడానికి తెలుగు రాష్ట్రాల ప్రజలు భారీ సంఖ్యలోనే సిద్ధమవుతున్నారు. అయితే పండుగ వేళ ప్రయాణాలు చేసే వారికి బస్సులో చార్జీలతో జేబులు గుల్ల అవుతున్నాయి. సంక్రాంతి పండు గకు ఏర్పాటు చేసిన ప్రత్యేక రైళ్లలో ఇప్పటికే రిజర్వేషన్లు అయిపోగా, ఆర్టీసీ బస్సులలోనూ దాదాపు టికెట్లు దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రైవేట్ బస్సులు యజమానులు ప్రయాణికులను దోపిడీ చేయడం మొదలుపెట్టారు.

**ప్రైవేట్ బస్సుల దోపిడీ.. సాయిరెడ్డి పోస్ట్** :విపరీతమైన బస్సు చార్జీలతో నిలువునా దోచుకుంటున్నారు. ఇదే విషయాన్ని వైసిపి ఎంపీ విజయసాయిరెడ్డి సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు సంక్రాంతికి ధరలను రెట్టింపు చేసి ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారని సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెట్టారు. ఏపీలోని ముఖ్యమైన మార్గాలలో ధరలను రెట్టింపు చేశారని ఒకేసారి మూడురెట్లు ధరలను పెంచి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు.

**ఏపీ సర్కార్ కు సాయిరెడ్డి విజ్ఞప్తి** :ఈ దోపిడీ విధానం వల్ల పండుగల సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ క్రమంలోనే ఆయన ఏపీ ప్రభుత్వానికి సంచలన విజ్ఞప్తి చేశారు. తక్షణమే రంగంలోకి దిగి ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు ప్రజా ధనాన్ని దోపిడీ చేస్తున్న దానిపైన చర్యలు తీసుకోవాల ని విజయ సాయి రెడ్డి ఏపీ సర్కార్ కు విజ్ఞప్తి చేశారు.

**ఒక్కసారిగా పెంచేసిన ఏసీ స్లీపర్ కోచ్ బస్సుల టికెట్ల ధరలు** : ఇదిలా ఉంటే మామూలు రోజుల్లో 1500 రూపాయల వరకు ఉండే హైదరాబాద్ వైజాగ్ ప్రైవేట్ బస్సులో ఏసి స్లీపర్ టికెట్ ఇప్పుడు 5000 రూపాయలుగా ఉంది. మామూలు రోజుల్లో 1200 రూపాయలు వరకు ఉండే హైదరాబాద్ తిరుపతి టికెట్ ప్రస్తుతం 3000 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నాయి ప్రైవేటు బస్సులు యాజమాన్యాలు.

**ప్రజల నుండి చార్జీల కట్టడికి డిమాండ్** : ఇక మరికొన్ని ఏసి స్లీపర్ బస్సులు అయితే 7500 వరకు హైదరాబాద్ నుంచి విశాఖకు టికెట్ ధరలను వసూలు చేస్తున్నారు అంటే అతిశయోక్తి కాదు . అయితే ప్రైవేట్ బస్సు యాజమాన్యాల చార్జీల బాదుడిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని ప్రజల నుంచి కూడా డిమాండ్ వినిపిస్తుంది.

# ఉత్తరాంధ్ర వైభవాన్ని చాటి చెబుదాం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- రేపటి ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయవంతం చేద్దాం

విశాఖ,():ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయం చేద్దామన్నారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ఈనెల 8 న విశాఖపట్నం రానున్న నేపథ్యంలో సహచర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి విశాఖ సర్క్యూట్ హౌస్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా చేద్దామని అన్నారు. ఉత్తరాంధ్ర వైభవాన్ని చాటి చెప్పే విధంగా ఉండాలని అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయరున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అని ఏర్పాట్లు పూర్తి చేద్దామని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, అందరూ సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామని అన్నారు. పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.





# ప్రత్యేక బృందాలు ద్వారా "ఎన్టీఆర్" భరోసా

## దివ్యాంగుల "సదరం" పరిశీలన.. ప్రారంభం

దెందులూరు,(విశ్వ విజేత- ప్రత్యేక ప్రతినిధి): జిల్లాలో ఎన్.టీ.ఆర్ భరోసా దివ్యాంగుల సదరం సర్టిఫికేషన్ పరిశీలనలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం సదరం సర్టిఫికెట్ పరిశీలన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ప్రభుత్వం పరిశీలనకు కేటాయించిన గుంటూరు, విజయవాడ, ఒంగోలు నుండి ప్రభుత్వ డాక్టర్ లు పరిశీలన ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని దెందులూరు మండలంలో 60 మంది ఫించన్ దారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి అర్హతను పరిశీలించడం జరిగింది. వీరు బృందాలుగా విడిపోయి వారి కేటాయించిన గ్రామాలు అనగాఒక బృందం కొవ్వలి నుండి రెండో బృందం సోమవరప్పాడు నుండి మూడవ బృందం దెందులూరు నుండి పరిశీలన చేయడం జరిగింది రోజువారి పరిశీలన నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం ను డి.ఆర్.డి. ఏ ప్రాజెక్టు డైరెక్టర్ డా.ఆర్.విజయరాజు డి. సి.హెచ్.ఎస్ సతీష్ ఎంపిడిఓ శ్రీదేవి పర్యవేక్షించారు.



# జిల్లా కలెక్టర్‌ను మార్యాదపూర్వకంగా కలిసిన డిఎఫ్ఓ శ్రీశుభమ్

ఏలూరు,( ఏలూరు జిల్లాకు జిల్లా అటవీశాఖ అధికారిగా శ్రీశుభమ్ బాధ్యతలు చేపట్టిన సందర్బంగా సోమవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ వెట్రిసెల్వి శ్రీశుభమ్ కు అభినందనలు తెలిపారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు సబ్ డివిజన్ నుండి బదిలీపై ఏలూరు జిల్లా అటవీశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.




# పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీలు 276..

## అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు పిజిఆర్ఎస్(ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) ద్వారా అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి.. జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్వో వి. విశ్వేశ్వరరావు,ఆర్డివో అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్ లతో కలిసి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించి నాణ్యతగల ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 276 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**అందిన అర్జీలలో కొన్ని..**:ఏలూరుకు చెందిన పాల వెంకటరమణ దివ్యాంగుల పెన్షన్ ఆరు వేలు నుంచి 15 వేలకు పెంచాలని కలెక్టర్ కు అర్జీ అందజేశారు. మండవల్లి మండలం కొవ్వూరుకు చెందిన గుడివాడ ఇందిర తన అనుమతి లేకుండా తన భూమిని చెరువుగా మార్చిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయుమని అర్జీ అందజేశారు. ముసునూరు మండలం వేల్పుచర్ల గ్రామానికి చెందిన గరికిముక్కు భవాని ప్రభుత్వ కాలేజిలో బిఎస్సీ నర్సింగ్ సీటు ఇప్పించమని కోరుతూ అర్జీ అందజేశారు. కొయ్యలగూడెం మండలం సీతంపేట గ్రామానికి చెందిన కూసిమంచి చంద్రరావు సర్వే నెంబరులోని 0.34 సెంట్ల భూమిని తన పేరున ఆన్ లైన్ చేయవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన కుప్పా వెంకట్రావు తన వ్యాపార స్థలం ప్రక్కన పెంటకుప్పవేసి పరిసర ప్రాంతాలవారికి దుర్వాసన వచ్చిఅసౌకర్యంగా ఉందని పెంటకుప్పను తొలగించాలని అర్జీ అందజేశారు.



కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 06 : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చి అర్జీల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల



పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో ఉద్యోగుల కుటుంబాల సభ్యులు హౌస్ హెూల్డ్ డేటాలో 1888 మంది నమోదు కాలేదు అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ, పోలీస్ శాఖ, ప్రజాఆరోగ్యశాఖ లో 1200 మందిసభ్యులు హౌస్ హెూల్డ్ డేటాలో నమోదు కాలేదన్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు ఉద్యోగుల కుటుంబాల సభ్యుల వివరాలను హౌస్ హెూల్డ్ సర్వేలో డేటాలో నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం క్రింద జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను సంక్రాత్రి నాటికి పూర్తి చేసి ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 46 కోట్ల రూపాయల పనులు మాత్రమే జరిగాయని పనులు వేగవంతం చేసి సంక్రాత్రి నాటికి పూర్తి చేయాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించాలన్నారు.జిల్లాలో పెన్షన్లు పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మోమోటోలు, ప్రశంసా పత్రాలతోపాటు నగదు పురస్కారం కూడా జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం బాపట్ల కు చెందిన 16 మంది బృందం బధిరులు నెల్లూరులో క్రికెట్ పోటీలు విజేతలు కప్ గెలుసుకున్న%శీ%దుకు వారిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విల్లేమ్స్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డ్వామా ప్రాజెక్ట్ పద్మాజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

## కమ్యూనిటీ హాల్ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం / గార,గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని వమరవల్లి పంచాయతీ గొర్రెలవానిపేటలో సోమవారం కమ్యూనిటీ భవనం రోడ్లకు ఎమ్మెల్యే శంకర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత వైసిపి హయాంలో గ్రామాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడంతో గ్రామాల్లో రోడ్లు కాలువలు శిథిలావస్థకు చేరిపోయాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా అందిస్తున్నట్టు చెప్పారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని నియోజకవర్గంలో అన్ని విధాల అభివృద్ధి చేయడం లక్ష్యమని పేర్కొన్నారు. ఇటీవల గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ, ప్రజా దర్బారు కార్యక్రమాల్లో ప్రజల నుంచి రోడ్లు కాలువలు కావాలని వెనకాల ఎక్కువగా అందాయన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే శంకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గార మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులపై సర్పవరం సీఐ లాటితో దాడి



కాకినాడ రూరల్ ::స్థానిక గోడారిగుంటకు చెందిన ఒక పెళ్లయిన యువతి తనను గత సంవత్సర కాలంగా ఏపీఎస్పీ కానిస్టేబుల్ చనిపోయిన లోవరాజు లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసి ఐదు రోజులైనా కేసు నమోదు చేయకపోవడంతో సోమవారం ఆ యువతీతోపాటు ఆ యువతి భర్త బంధువులు సర్పవరం పోలీస్ స్టేషన్కు చేరుకొని కేసు నమోదు చేయకపోవడంపై ప్రశ్నించగా ఆగ్రహంతో సర్పవరం సీఐ బాధితులపై లాఠీతో దాడి చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. తప్పు చేసిన వ్యక్తినే కష్టటిలోకి తీసుకోకుండా కేసు నమోదు చేయకుండా ఫిర్యాదు చేసిన తమను ప్రతిరోజు పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేసిన రోజే తమను భయభ్రాంతులకు గురిచేసి రాజీ పడాలని పోలీసులు ఒత్తిడి తీసుకువచ్చారని బాధితులు ఆరోపిస్తున్నారు. అయినా తాము రాజీ పడబోమని చెప్పడంతో అయితే పెద్దలను తీసుకొని రండి అప్పుడు చూద్దాం అని చెప్పి ఆ రోజు పంపించి వేసి ఆ రోజు నుండి ఇప్పటివరకు కేసు నమోదు చేయకుండా పోలీసులు బాధిత మహిళను, ఆమె భర్తను బంధువులను స్టేషన్ చుట్టూ తిప్పుతూనే ఉన్నారు. కనీసం సిఐని కలిసే అవకాశం కూడా లోపలికి రానివ్వకుండా ఆపేసి భయపెడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో చేసేది లేక పోలీసుల వ్యవహార శైలి తమను భయభ్రాంతులకు గురి చేయడంతో తాము స్టేషను ముందు బైటా ఇస్తామని చెప్పడంతో సీఐ లాఠీ



తీసుకొని బాధిత మహిళలకు సంబంధించిన బంధువులపై లాంటితో దాడి చేశారని తమకు తీవ్ర గాయాలయ్యాయని బాధితులు ఆరోపిస్తున్నారు. తాము ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేయకుండా రాజీ పడాలని ఇబ్బందులకు గురి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ ఐదు రోజుల తర్వాత కూడా కేసు నమోదు చేయకపోవడంతో కేసు నమోదు చేయాలని అడగడమే నేరంగా తమపై సిఐ దాటికి పాల్పడ్డారని, సీఐపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కేసు రాజీ పడాలని తమపై ఒత్తిడి తీసుకువచ్చి భయభ్రాంతులకు గురిచేసిన లేడీ ఆఫీసర్ మీద కూడా పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేయాలని బాధితులు కోరుతున్నారు. లేదంటే ఎస్పీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేయడానికి సిద్ధమని బాధితులు తెలిపారు.

# పేపర్ మిల్లు యాజమాన్యం మొండి వైఖరి మారాలి..



సీతానగరం :)పేపరు మిల్లు యాజమాన్యం మొండి వైఖరి విడనాడి కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,ఎపి ఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం డిమాండ్ చేసారు. వేతన ఒప్పందం జాప్యం చేస్తూ రావడంతో గత్యంతరం లేక కార్మికులు బాధతో సమ్మెకు దిగి రోడ్డెక్కారని వారు పేర్కొన్నారు. పేపర్ మిల్లు కార్మికులకు సంబంధించిన కార్మిక సంఘాల నాయకులతో సోమవారం మధ్యాహ్నం సమావేశమయ్యి అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ నాయకులు వచ్చి పిలుపు ఇస్తే వచ్చిన ఉద్యమం కాదని,కార్మికులు వాళ్ళంతట వాళ్ళ సమ్మెకు దిగారన్నారు. జయ కృష్ణ,ప్రవీణ్ చౌదరి అనే వ్యక్తులు మిల్లులో ఉండి సంస్థను అమ్మేసే కార్యక్రమం చేపడుతున్నారని కార్మికుల సంక్షేమానికి వారి ఇరువురు తూట్లు పొడుస్తున్నారన్నారు.తమకు జరుగుతున్న అన్యాయం మీద ఓపిక పట్టి పట్టి చివరకు తిరుగుబాటు వచ్చిందని ఆయన అన్నారు. యాజమాన్యం దిగిరాకపోతే సహించేదిలేదన్నారు. లాకౌట్ ప్రకటిస్తామని చెప్పేస్తే ఎవరూ ఇక్కడ భయపడే పరిస్థితి లేదన్నారు. కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి లాభాలు రావడానికి దోహదం చేసారని ఆయన అన్నారు.చట్టాలను అతిక్రమించి పనిచేస్తా మంటే సహించేదిలేదని రాజా హెచ్చరించారు. కార్మికులకు ఉపయోగం కలగాలని, యాజమాన్యానికి కూడా లాభం రావాలని తాము కోరుకుంటామని అయితే డబ్బులు ఎత్తుకుపోతాం, కష్టం కార్మికులదే అనే ధోరణిలో వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక గడిచిన ఏడునెలలుగా చాలా ఓపికగా కార్మికులు వేచి ఉన్నారని ఆయన చెబుతూ,కూటమి ప్రజాప్రతినిధులు కూడా కార్మికుల న్యాయ బద్ధమైన కోర్కెలు అర్థం చేసుకుని,కార్మికుల వైపు నిలబడాలని ఆయన కోరారు.రాబోయే రెండు రోజుల్లో సానుకూల ప్రకటన యాజమాన్యం నుంచి రాకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తా మని రాజా చెప్పారు. ఈ సందర్భంగా శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కార్మికుల ఉద్యమం న్యాయ పరంగా జరుగుతోందని, ఓపికతో ఎదురు చూసి చివరకు సమ్మెకు దిగారని అన్నారు.కార్మిక చట్టాలను యాజమాన్యం పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తా మంటే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ ఉద్యమంలో కార్మికుల ఆవేదన,కష్టం కనిపిస్తు న్నాయని ఆయన అన్నారు. ప్రపంచం లోని ఎక్కడా లేని విధంగా భారత దేశ చట్టాల ను అతిక్రమించి యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కావాలని, యాజమాన్యం దిగి రావాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఇప్పటికే స్పందించిందని,అయితే ప్రభుత్వం మరింతగా స్పందించాలని శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు అవసరమైతే రాజమండ్రి ప్రజానీకం అందరూ కార్మికులకు మద్దతుగా రాజమండ్రి బంద్ కి పిలుపు ఇచ్చినా ఆశ్చర్య పోనవసరం లేదని ఆయన అన్నారు. కొంతమంది అధికారులు యాజమాన్యం దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకు వెళ్లకుండా కనీస సమస్యలు కూడా పరిష్కారం చేయడం లేదని అర్థం అవుతోందని శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు. కార్మికులను విభజించి పబ్బంగడుపుకోవాలని చూస్తే ఊరుకోబోమన్నారు.అవసరమైతే అఖిల పక్ష సమావేశం కూడా ఏర్పాటుచేస్తామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అరుణ్ కుమార్ వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్తమూరు లో నవగ్రహ నక్షత్ర వనారామం వార్షికోత్సవం



మండపేట వృక్షాలు లేనిదే మానవ మనుగడ లేదని అటువంటి చెట్లను భక్తితో పూజించాలని ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్తి బులి స్వామి రెడ్డి పేర్కొన్నారు. వృక్షాల ద్వారా సుఖమంతమైన జీవితాన్ని పొందాలని సనాతన ధర్మం బోధిస్తుందన్నారు. దీన్ని పురస్కరించుకుని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి 9 ఏళ్ల క్రితం తమ తల్లిదండ్రులు దివంగత సత్తి లక్ష్మణ రెడ్డి,సత్యవతి దంపతుల పేరున అర్తమూరు గ్రామంలో శ్రీ సత్య లక్ష్మణ నవగ్రహ నక్షత్ర వనారామాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆయుర్వేద ఔషధ గుణాలు గల మొత్తం 56 మొక్కలను దేశ విదేశాల నుండి తెప్పించి నాటామని పేర్కొన్నారు. ఆ వనారామానికి సోమవారం 9వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతి మనిషి జన్మత కొన్ని నక్షత్ర దోషాలు ఉంటాయన్నారు. వారి పరిహారార్థం మొక్కలను దైవానికి ప్రతికలుగా పూజించమని అలాగే మహిళల దోష నివారణార్థం కూడా మొక్కలను పూజించాలని శాస్త్రాలు చెబుతున్నాయని రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నఅనపర్తి హైందవ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రెడ్డి సురేష్ శర్మ మాట్లాడుతూప్రజాసేవ కోసం దైవ ప్రతికగా ప్రత్యేకం గా మొక్కలు నాటిన బుల్లి స్వామి రెడ్డి ధన్యులని ప్రశంసించారు. ఆయన అర్చకత్వంలో తొలుత బృందావనంలో రాధాకృష్ణులకు తులసి మాతలకు పూజలు నిర్వహించారు. అనంతరం మహిళల దోష నివారణ నవగ్రహ వనరామంలో పూజలు నిర్వహించారు. ఏ వ్యక్తి నక్షత్రానికి సంబంధించిన ఆ నక్షత్రానికి సంబంధిం చిన మొక్క వద్ద ఒకేసారి సామూహికంగా పూజలు నిర్వహించారు. అనంతరం హెూమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. సత్తి బుల్లి స్వామి రెడ్డి శ్రీదేవి దంపతులు, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి కృష్ణవేణి దంపతులు, సత్తి సత్యనారాయణ రెడ్డి లక్ష్మీనారాయణ దంపతులు, పులగం సూర్యనారాయణ, రెడ్డి విజయలక్ష్మి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, లక్ష్మి సత్తి రామకృష్ణారెడ్డి, కృష్ణవేణి దంపతులు సత్య సత్యనారాయణరెడ్డి, వెలగల శివారెడ్డి, తాడి సుబ్బిరెడ్డి, సతీష్, తాడి శ్రీనివాస్ రెడ్డి, బులి సూర్య శ్రీనివాసరెడ్డి, తాడి అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఉద్యమిస్తేనే విజయం

## ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావ్లే



కాకినాడ, : యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా రెండో రోజు మహిళా సదస్సు యన్ అరుణకుమారి అధ్యక్షతన ప్రారంభించారు. ఈమె మాట్లాడుతూ "బాలికలకు బంగారు భవిష్యత్తు ఇద్దాం- బంగారు భారత్ నిర్మిద్దాం" అని తెలిపారు. లింగ వివక్షతలు నేటికీ కొనసాగుతూనే ఉంది అని, వీటి నిర్మూలన విద్యా ద్వారానే సాధ్యం అవుతుంది అని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావ్లే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల పూర్తి అయినా, నేటికీ మహిళలపై లైంగిక వేధింపులు, దోపిడీ కొనసాగుతూనే ఉండుట ఆందోళన కలిగిస్తోంది అని తెలిపారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన సమాన అవకాశాలు నేటికీ మహిళలకు అందిన ద్రాక్షగా ఉన్నాయి అని తెలిపారు. రాజకీయ, ఆర్థిక సామాజికంగా నేటికీ వివక్షతను కుటుంబ స్థాయి నుంచి ఎదుర్కొంటున్నారని తెలిపారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ వంటి సంఘసంస్కర్తలు మహిళా అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. గృహ హింస పెరుగుతుంది అని తెలిపారు. స్ట్రక్చరల్ వయొలెన్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతన పెన్షన్ విధానంలోనే ఆర్థిక దోపిడి ఉంది అని సీనియర్ మహిళా నాయకురాలు సంయుక్త తెలిపారు. ఉద్యమాల్లో మహిళలు పాల్గొనాలి యుటిఎఫ్ రాష్ట్ర మాజీ మహిళా కార్యదర్శి సి కమలకుమారి పేర్కొన్నారు. మరో రాష్ట్ర మహిళా కార్యదర్శి కె విజయగౌరి మాట్లాడుతూ నేటికీ వేతన వ్యత్యాసాలు కొనసాగుతూనే ఉండుట ఆందోళన కలిగిస్తోంది అని తెలిపారు. మహిళా నాయకురాలు వసుంధర మాట్లాడుతూ మధ్య యుగం కాలంలో దేశంలో మహిళలపై వివక్షత ప్రారంభమై, నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి అని తెలిపారు. వీటిని ఎదుర్కొనడానికి ఫెమినిస్ట్ ఉద్యమాలు ద్వారానే లింగ వివక్షతలు తొలగుతాయని, వీటిలో ఉపాధ్యాయ పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు విజయగౌరి, నాగమణి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందజలో వుండాలి

## యు టి ఎఫ్ సభలో చైర్ పర్సన్ దుర్గా రాణి



మండపేట: మహిళలు అన్ని రం గాల్లో ముందజ లో ఉండాలని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. కాకినాడ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభల్లో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి గా పేర్కొన్నారు. ఎంతటి వారైనా ఉన్నత స్థితి కి వెళ్లాలంటే వారి గురువుల తర్ఫీదు కారణమన్నారు. సావిత్రి బాయి పూలే వల్లే మహిళలు గడప నుండి బయటికి వచ్చి విజయాలు సాధించారని పేర్కొన్నారు.

# స్విమ్మర్ గోలి శ్యామలకు కలెక్టర్ అభినందనలు



కాకినాడ, : విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు బంగాళాఖాతంలో వారం రోజులపాటు 150 కిలో మీటర్లు ఈది ఘనతను సాధించిన కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన శ్రీమతి గోలి శ్యామలను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఘనంగా సత్కరించారు. వయసుతో నిమిత్తం లేకుండా విశాఖలో మొదలుపెట్టి ఈదుకుంటూ విజయవంతంగా కాకినాడకు చేరుకోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆమెకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. సముద్రాలనుఈదడం హాబీగా పెట్టుకున్న ఆమె ధైర్య సాహసాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ కొనియాడారు.

# ఎ.సి.వై రెడ్డి విగ్రహ ఆవిష్కరణ



రాజమహేంద్రవరం : జెండాపంజా రోడ్ మద్దూరి అన్నపూర్ణయ్య గారి పార్కు నందు రాజమండ్రి మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ రాష్ట్ర డ్రైనేజ్ బోర్డు చైర్మన్ గౌరవ శ్రీ ఎ.సి.వై రెడ్డి గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పాల్గొన్నారు.

# మహిళలపై దాడులు చేస్తే సహించేది లేదు : కలెక్టర్ పి ప్రశాంతి




నల్లజర్ల :జిల్లాలో మహిళలపై దాడులు చేస్తే సహించేది లేదని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మీ ప్రశాంతి పేర్కొన్నారు. మండల కేంద్రం నల్లజర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం నాడు పాల్గొన్న కలెక్టర్ ప్రశాంతికి ప్రకాష్ రావు పాలెం గ్రామానికి చెందిన ఒంటరి మహిళ మర్లపూడి ప్రభావతి ఇచ్చిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించారు. స్థానిక పోలీస్ అధికారిని పిలిచి మహిళ ఫిర్యాదు పై కఠిన చర్యలు తీసుకుని ఆమెకు న్యాయం చేయాల్సిందిగా.. ఇంటి నిర్మాణాన్ని కూల్చేస్తూ చంపుతానని బెదిరిస్తున్న భర్త, తన అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా స్థానిక ఐసిడిఎస్ అధికారులకు ఒంటరి మహిళ మర్లపూడి ప్రభావతికి రక్షణ కల్పించే దిశగా పూనుకోనుకోవాలని... న్యాయం చేయాల్సిందిగా బాధ్యతలు అప్పగించారు. జిల్లాలో మహిళల పట్ల ఎవరైనా అగౌరవంగా నడుచుకున్న.. వారిపై దాడులు చేసిన సహించేది లేదని హెచ్చరించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# విద్యాభివృద్ధే మా లక్ష్యం

ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 108ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్కూలు ప్రారంభోత్సవానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. మనసున్న మహారాజు పీవీజీ రాజు విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారన్నారు. ఆయన ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేసారన్నారు. విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చారని, ఎయిడెడ్ స్కూల్స్ వ్యవస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. సిరీస్ రాజు గారి లాంటి ఎంతో మంది గొప్ప వాళ్ళు ఈ స్కూల్ లో చదువుకున్నారనీ తెలిసిందన్నారు. సమావేశానికి వచ్చిన విద్యార్థులను చూస్తే కాలేజి రోజులు గుర్తు వస్తున్నాయాన్నారు. కాలేజిలో ఫ్రెండ్ షిప్ జీవితాంతం గుర్తుంటుందన్నారు. 2019-24వరకు కుటుంబం ఇబ్బందులు పడినప్పుడు నాకు స్నేహితులు అండగా నిలిచారనీ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తల్లిదండ్రులకు చెప్పలేని విషయాలను మిత్రులకు చెప్పి పరిష్కరించుకోవాలన్నారు. నాకు కఠినమైన ప్రయాణం ఇష్టం. మంగళగిరిలో 1985 తర్వాత టిడిపి గెలవలేదు. 2019లో 5,300 ఓట్లతో ఓడిపోయా. అయిదేళ్లు నియోజకవర్గానికి వదలకుండా కష్టపడ్డా. ప్రజల ఆశీస్సులతో 91వేల మెజారిటీతో గెలిచాను. దేవుడు ఒక్కొకరికి ఒక్కో రకమైన పరీక్ష పెడతాడు. పరీక్షను జయించే శక్తి మనకు ఇస్తాడు. సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించగలం. నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి జీవన ప్రయాణం చేయాలన్నారు.

**దేశాభివృద్ధిలో రతన్ టాటా కీలకపాత్ర :** ఒక వ్యాపార వేత్తగా ఉండి కంట్రీ ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి చివరి వరకు పనిచేసిన వారు రతన్ టాటా. భారతీయ కంపెనీల సమర్థను ప్రపంచానికి చాటిన గొప్ప పారిశ్రామిక వేత్త, విజనరీ రతన్ టాటా. ఇతర దేశాల కంపెనీలను కొనుగోలు చేసి విజయవంతంగా నడిపిన గొప్ప వ్యక్తి ఆయన. టాటా కంపెనీ పేరు వినగానే ఒక గౌరవం, ఒక ఆదరణ, ఒక నమ్మకం కలుగుతుంది. కోట్ల మంది విశ్వాసాన్ని పొందడం, దాన్ని దశాబ్దాలుగా కొనసాగించడం చిన్న విషయం కాదు. దీని వెనక ఎంతో దీక్ష, పట్టుదల, చిత్తశుద్ధి ఉంది. రతన్ టాటా సామాజిక కార్యక్రమాలకు కూడా పెద్ద ఎత్తున ఆర్థిక సాయం చేసి ఉదారతను చాటుకున్నారు. మా అమ్మమ్మ క్యాన్సర్ తో చనిపోతే ఎన్టీఆర్ గారు హైదరాబాద్ లో వరల్డ్ క్లాస్ వైద్యం ఉండాలనే ఉద్దేశంతో బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుచేశారు. ఆ సంస్థ కోసం 1992లో రతన్ టాటా 25కోట్లు విరాళం ఇచ్చారు. 2014 హుద్ హుద్ తుపాను సమయంలో టాటా ట్రస్ట్ సిఇఓకు నేను ఫోన్ చేస్తే 30సెకన్లలో 3కోట్లు సమకూర్చారు. డబ్బివ్వడం గొప్పకాదు, మాకు ఎటువంటి ప్రచారం అవసరం లేదన్నారు. ఆ మహనీయుడు చనిపోయేముందు నేనే బాంబే హౌస్ కు వెళ్లారు. అప్పటికే తీవ్ర అనారోగ్యంతో ఉన్నారు. టాటా చైర్మన్ చంద్రశేఖరన్ టిసిఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి 10వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్రంలో ప్రజా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేసి యువతకు మెరుగైన నెట్ వర్కింగ్ అందించేందుకు కృషిచేస్తాం.

టాటా గ్రూపును అగ్రగామిగా తీర్చిదిద్దిన రతన్ : టాటా గ్రూప్ రతన్ టాటా హయాంలోనే 10 వేల కోట్ల డాలర్ల వ్యాపార సామ్రాజ్యంగా అవతరించింది. టాటా గ్రూపును సాల్ట్ నుంచి సాఫ్ట్ వేర్ వరకు తీసుకెళ్లారు. లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పించారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 50 స్టార్టప్ లలో పెట్టుబడి పెట్టారు. తన సమర్థ నాయకత్వంలో ఆయన టాటా మోటార్స్, టాటా స్టీల్, టీసీఎస్, టాటా పవర్, టాటా కెమికల్స్, ఇండియన్ హొటల్స్, టాటా టెలీ సర్వీసెస్ సంస్థలను అగ్రశ్రేణి సంస్థలుగా తీర్చిదిద్దారు. టీసీఎస్ ను.. దేశంలో వెయ్యికోట్ల డాలర్ల వార్షిక ఆదాయం మైలురాయి దాటిన తొలి భారత ఐటీ కంపెనీగా నిలిపారు. 'ఇండికా' కారును దేశీయంగా అభివృద్ధి చేయడం ద్వారా, భారత ఆటోమొబైల్ కంపెనీలకు సొంతంగా కార్లను అభివృద్ధి చేసే సత్తా లేదన్న వాదానికి ఆయన తెరదించారు. టాటా గ్రూప్ నుంచి గతంలో ప్రభుత్వ పరమైన ఎయిరిండియాను మళ్లీ టాటాల పరిధిలోకి తేవాలన్నది రతన్ టాటా చిరకాల వాంఛ. అందులో భాగంగానే తమ గ్రూప్ వ్యవస్థాపకుడు జేఆర్‌డీ టాటా ప్రారంభించిన ఎయిర్ ఇండియాను మళ్లీ తమ పరిధిలోకి తేవాలనే ఏకైక లక్ష్యంతోనే ఎయిర్ ఇండియాను టాటా కొనుగోలు చేశారు. టాటా ను ఇండియాలోనే కాకుండా ప్రపంచ పటం పై పెట్టిన గొప్ప వ్యక్తి పద్మవిభూషణ్ రతన్ టాటా. 1961లో టాటా గ్రూప్?లో చేరిన రతన్ టాటా దేశ పారిశ్రామిక, వాణిజ్య రంగ పురోగతిలో కీలకపాత్ర పోషించించారు. వ్యాపారాలు చేయడం వేరు...విలువలతో కూడిన వ్యాపారాలు చేయడం వేరు. అలాంటి వారు అరుదుగా ఉంటారు. ఆ కోవలోకి వచ్చే మహనీయుడు రతన్ టాటా. అహర్నిశలు దేశం గురించి ఆలోచించిన రతన్ టాటా విగ్రహం పెట్టిన రఘురామ కృష్ణంరాజుకు అభినందనలు.

**చదువుతోపాటు నైతిక విలువలూ ముఖ్యమే :** ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లినా మీరు చదువుకున్న స్కూల్స్ ను మర్చిపోకండి. మీరు చదువుకున్న గ్రామాల్లో కంపెనీల శాఖలు ఏర్పాటుచేయండి. ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం"క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నాం. టీచర్లు చదువు మాత్రమే చెప్పాలి ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ. 944 కోట్లతో ఉచితంగా"సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్"పంపిణీ చేశాం. అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. త్వరలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నాం. కేజీ టూ పీజీ కరికులం మారుస్తున్నాం. చదువు తో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం. మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సు నుండే నేర్పించాలి. నేను పాదయాత్ర చేసినపుడు అనేకమంది మహిళలు తమ భద్రతపై ఆందోళన వ్యక్తంచేశారు. మహిళలకు గౌరవించేలా చట్టాలుచేస్తే సరిపోదు, సమాజంలో మార్పురావాలి. మార్పు ఇంటినుంచే మొదలుకావాలి. మార్పుతేవడానికి ఆడ-మగ సమానమనే భావన కల్పిస్తాం. స్కూలు టెక్ట్స్ బుక్ లో సమానంగా ఫోటోలు ఉండేలా చూస్తాం. మహిళలను చులకనగా చేసే పదాలు వాడకూడదు. ఆడ, మగ సమానం అనే భావన కలిగేలా ప్రత్యేక లెస్సన్స్ తీసుకొస్తాం. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహాదారునిగా చాగంటి కోటేశ్వర రావు గారిని నియమించాం. వారి డైరెక్షన్ లో ప్రత్యేక పాఠాలు రూపొందిస్తాం.

**అవిశ్రాంత పోరాట యోధుడు ట్రిపుల్ ఆర్ :** ఉండి నియోజకవర్గం నా గుండెల్లో ఉంటుంది. ఇక్కడి ప్రజలు చూపించే ప్రేమ నేను అప్పటికీ మర్చిపోలేను. మన ఫైర్ బ్రాండ్ ట్రిపుల్. ఆర్ అంటే రియల్ , రెస్పాన్సిబుల్, రెబల్. ఐదేళ్లు ఎలా పోరాడారో చూసారు కదా. రాజద్రోహం కేసు పెట్టి కొట్టినా వెనక్కి తగ్గలేదు. ఎమ్మెల్యే అయ్యాను, డిప్యూటీ స్పీకర్ అయ్యాను అని ఆర్. ఆర్ . ఆర్ రిలాక్స్ కాలేదు. కొన్ని సందర్భాల్లో నేను రఘురామతో విభేదించాను. చంద్రబాబు అరెస్టు సమయంలో నాకు ట్రిపుల్ ఆర్ అండగా నిలబడ్డారు. రాజద్రోహం కేసుపెట్టి కొట్టినా వెనకడుగు వేయలేదు. తనను కొట్టిన పోలీసులకు వాహనాలు కొనిచ్చిన విశాల హృదయుడు ట్రిపుల్ ఆర్. రాష్ట్రం చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ప్రతినెలా 4వేల కోట్ల డెఫిషిట్ ఉంది. సవాళ్లను అవకాశంగా తీసుకుని నియోజకవర్గ అభివృద్ధి కోసం రఘురామ పనిచేస్తున్నారు. కలెక్టర్ గారు అథారిటీ గా ఉండి డెవలప్మెంట్ ఫండ్ ఏర్పాటు చేసారు. రఘురామ గారు, ఆయన మిత్రులు చేస్తున్న అభివృద్ధి పనులు గురించి తెలుసుకున్న తరువాత ఆశ్చర్యానికి గురయ్యాను. సుమారుగా రూ.60 లక్షలు ఖర్చు చేసి ఉండి జెడ్పి హై స్కూల్ ను రెన్నోవేట్ చేసారు. నియోజకవర్గం లో 34 స్కూల్స్ ఉంటే 31 స్కూల్స్ లో ఇప్పటికే మరమత్తులు పూర్తి చేసి ప్లే గ్రౌండ్స్ కూడా ఏర్పాటు చేసారు. బీసీ, ఎస్సి వెల్ఫేర్ హాస్టల్స్ లో బెడ్స్ ఏర్పాటు చేసారు. పోలీస్ స్టేషన్స్ ఆధునీకరణ, కొత్త వాహనాలు కూడా సమకూర్చారు. డ్రైన్స్ క్లీనింగ్, పంట కాలువలు శుభ్రం చేస్తున్నారు. సురక్షిత తాగునీరు అందించేందుకు 34 గ్రామాల్లో

## సినిమా హత్యల్లో తెలంగాణా లో ఒక న్యాయం, ఆంధ్రప్రదేశ్ లో ఒకన్యాయమా




రాజమహేంద్రవరం :తెలంగాణా లో జరిపిన సినిమా హత్యకు 2 కోట్లు ఒక ఉద్యోగం ఆంధ్రప్రదేశ్ లో రెండు సినిమా హత్యలు లకు 10 లక్షలా దిల్ రాజ్ ఇది నీకు తగునా ! అని రాష్ట్రయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆక్షేపణ చేసారు ..హైదరాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద గల సంధ్య థియేటర్ లో పుష్ప సినిమా కు వచ్చిన సినిమా హీరో అల్లు అర్జున్ ను చూడటానికి వచ్చిన తొక్కిసిలాట ఘటనలో తల్లి రేవతి చనిపోయారు. ఆఘటనలో బిడ్డ తేజ నేటికి కోలుకోలేని స్థితిలో వున్నారు . ఆ ఘటనలో పెద్దమనిషి పాత్ర పోషించిన సినీ నిర్మాత దిల్ రాజ్ అల్లు కుటుంబంతో ఒక కోటి , పుష్ప యూనిట్ నుండి ఒక కోటి దగ్గర వుండి ఇప్పించారు . మృతురాలు భర్త కు ఉద్యోగం సైతం ఇప్పించనున్నారు . చికిత్స పొందుతున్న తేజ వైద్య ఖర్చులు సైతం బరాయిస్తున్నట్టు ప్రకటించు కున్నారు . నిజానికి ఆ ఘటనలో అల్లు అర్జున్ అభిమానులను సంధ్య థియేటర్ వద్దకు రండి అని పిలుపు ఇచ్చినట్టు ఎక్కడా ఆధారాలు లేవు . రామ్ చరణ్ హీరోగా వస్తున్న "గేమ్ చేంజర్ " సినిమా ప్రీ ఈవెంట్ ఫంక్షన్ రాజమండ్రి వేమగిరి ప్రాంతం వద్ద జరుగుతుంది మెగా అభిమానులు తరలి రండి అని సినిమా యూనిట్ నిర్వాహకులనుండి బారిగా పిలుపునిచ్చారు. అందుకు అవసరమగు అధికారిక సహాయ సహకారాలను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ , ఎస్పీ దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి , మంత్రి వర్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారికంగా గేమ్ చేంజర్ ఈవెంట్ ను ప్రోత్సాహించారు . ఒక ప్రైవేట్ కార్యక్రమానికి ప్రభుత్వం నుండి ఈ విధంగా అండ దండలు ఇవ్వటం ఆంధ్రప్రదేశ్ లో ఇదే మొదటి సారి అనుకుంటున్నాము . గేమ్ చేంజర్ సినిమా యూనిట్ పిలుపు మేరకు యువత బారిగా తరలి వచ్చారు . ఇద్దరు యువకుల అకాల మరణానికి కారకులయ్యారు . తెలంగాణాలో జరిగిన ఘటనకు మొత్తంగా రెండు కోట్లు, ఒక ఉద్యోగం, వైద్య ఖర్చులుకు బాధ్యత వహించిన దిల్ రాజ్ ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి లో జరిగిన సినిమా హత్యలకు 10 లక్షలతో చేతులు దులుపు కోవటం తగునా ! దిల్ రాజ్ అని ఆయన హితవు పలికారు .అల్లు కుటుంబాన్ని బెదిరించి మరి పెద్ద మొత్తంలో బారిగా నష్ట పరిహారం ఇప్పించిన దిల్ రాజ్ మెగా కుటుంబం పట్ల మెతక వైఖరితో బాధిత కుటుంబానికి ఎందుకు అన్యాయం చేస్తున్నట్టో దిల్ రాజ్ సమాధానం చెప్పాలి . అల్లు కుటుంబంకు ఒక న్యాయం. మెగా కుటుంబానికి మరో న్యాయంగా దిల్ రాజ్ వ్యవహరించటం పెద్ద మనిషి హొదాకు తగదు . బాధిత కుటుంబాలకు చెరో రెండు కోట్లు , వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని చంద్రబాబు కూటమి సర్కార్ ను, నిర్మాత దిల్ రాజ్ ను , గేమ్ చేంజర్ సినిమా యూనిట్ ను అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు.

## బ్లేడ్ బ్యాచ్ దాడిలో గాయపడిన బాధితుడిని పరామర్శించిన పెందుర్తి అభిరామ్.



సీతానగరం ) తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం ముగ్గళ్ల గ్రామంలో నూతన సంవత్సర ఫ్లెక్సీల ఏర్పాటులో జరిగిన బ్లేడ్ బ్యాచ్ దాడిలో గాయపడిన గెడ్డం అనిల్ ను టిడిపి యువ నేత పెందుర్తి అభిరామ్ పరమార్శించారు. ఒంటి మీద గాయాలు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జరిగిన దాడి విషయం పై సంబంధిత శాఖల అధికారులు చర్యలు

## ప్రమాదంలో ప్రస్తుత విద్యా విధానం



కాకినాడ కాషాయకరణ, కార్పోటీకరణ, కేంద్రీకరణ తత్వాలతో ప్రస్తుతం దేశంలో విద్యా విధానం బలహీనపడుతోందని కేరళ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి ఎంఏ బేబీ పేర్కొన్నారు. గత రెండు రోజులుగా కాకినాడలో జరుగుతున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం జరిగిన విద్యా సదస్సు యూటిఎఫ్ అసోసియేట్ అధ్యక్షుడు సురేష్ కుమార్ అధ్యక్షతన ప్రారంభించారు.కేరళా మాజీ విద్యా శాఖ మంత్రి బేబీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కేఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ విద్యా సదస్సులో బేబీ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభావితం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు నాణ్యమైన విద్య అందిస్తే పాఠశాలలు బాగుపడతాయని ఆయన పేర్కొన్నారు. విద్యా విషయంలో కేరళ రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో నిలవడానికి కారణం అక్కడ నాణ్యమైన విద్య అందించడమే అన్నారు. రాష్ట్రానికి సొంత విద్యా విధానం ఉండాలన్నారు. మాతృభాషలో పాఠశాల విద్య ఉంటేనే పిల్లలు ప్రయోజకులుగా తయారవుతారని ఆయన చెప్పారు. మాతృభాషలో ఉపాధ్యాయులు బోధించడానికి, విద్యార్థులు నేర్చుకోవడానికి ఎంతో అనువుగా ఉపయోగితంగా ఉంటుందన్నారు. సైన్స్ లో భారతదేశ నుంచి ప్రథమంగానోబెల్ పురస్కారం అందుకున్న సివి రామన్ మాతృభాషలోనే చదువుకున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త, ఎమ్మెల్సీ మాజీ ఫ్లోర్ లీడర్ వి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 2023 సంవత్సరంలో భారతదేశం నుంచి విదేశాల్లో చదువుకుంటున్నవిద్యార్థులు ఆయా దేశాలకు చెల్లించిన రుసుము లక్షా రెండు వేల కోట్లు అన్నారు. వీటిలో 42 వేల కోట్లు తెలుగు రాష్ట్రాల విద్యార్థిలే చెల్లించారని ఆయన చెప్పారు. ఇలాంటి సౌకర్యాలు మనదేశంలోనే ఉంటే విద్యార్థులు పొరుగు దేశాలకి వెళ్లాల్సిన అవసరం ఉండదు అన్నారు. చైనాలోని ఏ ఊరికి వెళ్లినాఆ ఊరిలో అందమైన భవనం ఏమిటి అంటే! అది పాఠశాలేఆయన చెప్పారు. మనదేశంలో విద్యకు సంబంధించి ఒక దార్శనికత , రాజకీయ విధానం లేకపోవడం వల్లే మన విద్యా విధానం చతికల పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కేరళ, తమిళనాడు, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యా విధానం ఎంతో బాగుంది అన్నారు. అందుకే ఆ రాష్ట్రాల్లో విద్యార్థులు 70 నుంచి 80% వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న 10 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ కుంటు పడుతుందని ఆయన పేర్కొన్నారు.యుటిఎఫ్ ఉపాధ్యాయులంతా ప్రభుత్వ విద్యా విధానాన్ని ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునేందుకు నడుం కట్టాలని బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. తమిళనాడు మదురై యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజమాణిక్యం మాట్లాడుతూ నూతన విద్యా విధానం2020 దేశంలో విద్యాభివృద్ధిని విచ్ఛిన్నం చేస్తోందన్నారు. నూతన విద్యా విధానం విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తోందన్నారు.రాష్ట్రాలు స్వాతంత్ర విద్యా విధానాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. పటిష్టమైన కామన్ స్కూల్ సిస్టం తోనే పాఠశాలలు తద్వారా విద్య దీని ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ టి ఎఫ్ ఐ) జాతీయ కార్యదర్శి సీఎన్ భారతి మాట్లాడుతూ దేశంలో విద్య పూర్తిగా వ్యాపారం అయిపోయిందన్నారు. ఉపాధ్యాయుల హక్కులు ఆయా ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు సిపిఎస్ ను వెంటనే రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలన్నారు. ఉపాధ్యాయుడు సామాజికంగానూ, ఆర్థికంగానూ ఉన్నతంగా ఉన్నప్పుడే మంచి బోధన చేయగలడని అప్పుడే మంచి సమాచారం సాధ్యమన్నారు. ఏపీ ఎస్టీవో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివారెడ్డి, విద్యాసాగర్ మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు వల్ల ఉపాధ్యాయులు, సమాజంలో ఎంతో చైతన్యం పెరుగుతుందన్నారు. యుటిఎఫ్ క్రమశిక్షణతో కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో ముదా వాహమన్నారు. మరో ఎస్టీవో నాయకులు రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే మేమంతా ఆందోళనకు సిద్ధమవుతామన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయనిఅన్నారు. ఇంకా ఎన్నో పాఠశాలలు, విద్యాలయాలు సరిపడినంత బోధన సిబ్బంది లేక సతమతమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే 117జీవని రద్దు చేయాలని. మూడు నాలుగు ఐదు తరగతులు ప్రాథమిక పాఠశాలల్లోనే ఉంచాలని పేర్కొన్నారు. భవిష్యత్ కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా సంసిద్ధులు కావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కే ఎస్ లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు, బొర్రా గోపి మూర్తి, యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కే. శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహన్రావు, కిషోర్, మనోహర్, లక్ష్మీ రాజ్యం జ్యోతి బస్సు, అన్నారాం, కుమార్ రాజా, ఎన్న అరుణకుమారి కాకినాడ జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె నరేష్ తోటకూర చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు యుటిఎఫ్ సాంస్కృతిక బంధం ఆలపించిన ఉద్యమ గీతాలు అందరినీ ఆహ్లాదపరిచాయి. ఈ సందర్భంగా నగరంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

## పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక




మండపేట ) మండపేట ఏడిద రోడ్డు లోని ఎస్ వి ఎస్ ఆర్ ప్రభుత్వ పాఠశాలలో 1975 లో ఎస్ ఎస్ సి చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక కార్యక్రమం ఘనం గా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. తాము చదివి 50 ఏళ్లు అయినా సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఇదే స్కూల్ లో విద్య అభ్యసించానని పేర్కొన్నారు. ఇక్కడ విద్యార్థులు చాలా మంది ఉన్నత స్థానాల్లో వున్నారని పేర్కొన్నారు. 1975 బ్యాచ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను ప్రశంసించారు . అప్పటి తెలుగు అధ్యాపకులు గుంటూరి సాంబ శివ రామ శర్మ, లెక్కల అధ్యాపకులు అద్దంకి వీర్రాజు లను ఘనంగా సత్కరించారు. మూడేళ్ల క్రితం ఇదే పాఠశాల కు స్టీల్ డైనింగ్ టేబుల్,కుర్చీలు ఈ బ్యాచ్ విద్యార్థులు అందజేశారు. కొన్ని గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేశారు.వచ్చే ఏడాది నుండి పదవ తరగతి లో అత్యధిక

## పశుసంవర్ధకశాఖ జేడీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గోవిందరాజు

### సామూహిక నట్టల నివారణా కార్యక్రమం: పట్ల ప్రత్యేక శ్రద్ధ



ఏలూరు సిటీని:, ఏలూరు జిల్లా పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులుగా టి. గోవిందరాజు నియమి తులయ్యారు. ఇప్పటివరకు ఈ స్థానంలో పనిచేసినటువంటి గెడ్డం నెహ్రూ బాబు పదవి విరమణ చేయడంతో టి. గోవింద రాజు ను సంయుక్త సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలతో ప్రభుత్వం నియమి ంచింది. ఇప్పటివరకు గోవిందరాజు పశుసంవర్ధకశాఖ ఏలూరు డివిజన్ ఉపసంచాలకులుగా బాధ్యతలు నిర్వర్తించారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో, అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని చెప్పారు. జనవరి నెలలో లేగదూడలు, గేదెల్లో సామూహిక నట్టల నివారణా కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. జనవరి నెలాఖరు నాటికి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. కాగా ఏలూరు జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం క్రింద నూటికి నూరు శాతం సబ్సిడీతో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం క్రింద 10 నుంచి 50 సెంట్లు వరకు రైతులు తమ పొలాల్లో గడ్డిని పెంచుకోవచ్చునని చెప్పారు. పశుగ్రాసం చేతికి అందిన

# వక్ఫ్ భూమిలో కుంభమేళా..! తెరపైకి సంచలన వివాదం



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి చివరి వరకు జరుగనున్న మహా కుంభమేళాకు ప్రపంచ నలుమూలల నుంచి 40 కోట్ల మందికిపైగా భక్తులు వస్తారని అంచనా. యాత్రికులు, భక్తుల కోసం యూపీ ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే వందలాది అఖాడాలు అక్కడకు చేరుకుని.. తమ పీఠాలను ఏర్పాటుచేశాయి. అటు, రైల్వే శాఖ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. 50 రోజులపాటు 13 వేల రైళ్లు నడపాలని నిర్ణయించింది. ప్రయాగ్‌రాజ్‌లో 12 ఏళ్లకు ఒకసారి జరిగే కుంభమేళా.. జనవరి 13న ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 27 వరకు 45 రోజుల పాటు కొనసాగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో 40 కోట్ల మందికి పైగా పుణ్యస్నానాలు చేస్తారని అంచనా వేస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేసింది. వారం రోజుల్లో మొదటి షాహీ స్నానంతో కుంభమేళా ప్రారంభం కానుండగా.. కొత్త వివాదం తెరపైకి వచ్చింది. కుంభమేళా జరుగుతోన్న ప్రదేశం వక్ఫ్ బోర్డుకు చెందిందని ప్రయాగ్‌రాజ్‌లోని ముస్లింలు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, అఖాడాలు ఏర్పాటుచేసిన స్థలం కూడా తమదేనని వాదిస్తున్నారు.ముస్లింల వాదనల ప్రకారం 54 బిఘాలు (దాదాపు 34 ఎకరాలు) భూమి వక్ఫ్ బోర్డుకు చెందుతుంది. ఆ భూమిలో ముస్లింల ప్రవేశాన్ని నిరోధించలేమని, అది వారికే చెందుతుందని బోర్డు గట్టిగా చెప్పింది. అఖిల భారత ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా షహబుద్దీన్ రజ్వీ బరేల్వీ మాట్లాడుతూ... వక్ఫ్ స్థలంలో ఇంతటి ఉత్సవం నిర్వహించేందుకు ముస్లింలు అనుమతించి తమ విశాల హృదయాన్ని చాటుకున్నారని అన్నారు... హిందువులు కూడా ఇచ్చిపుచ్చుకునే రీతిలో ఈ కార్యక్రమానికి తమను అనుమతించాలని ఆయన కోరారు.ప్రయాగ్‌రాజ్‌లో జరిగే కుంభమేళాకు సాధువులు, ఆధ్యాత్మిక గురువులతో సహా ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంక్యలో తరలిరానున్నారు. కుంభ మేళా ప్రదేశాన్ని మొత్తం 25 విభాగాలుగా విభజించారు. ఇందులో 14 ప్రయాగ్‌రాజ్ నుంచి 9 కి.మీ. దూరంలోని ఝున్సీ వద్ద ఏర్పాటు చేశారు.ఇదిలా ఉండగా.. ప్రయాగ్‌రాజ్‌లోకి కేసీ పంత్ ఇన్‌స్టిట్యూట్ నెలకొల్పిన స్థలం కూడా వక్ఫ్ బోర్డుకే చెందుతుందునేది మరికొందరి వాదన. ముఖ్యంగా ఈ ఇన్‌స్టిట్యూట్‌లోనే కుంభ్ ఆర్కైవ్ సెంటర్ స్థాపించారు. కుంభమేళా నేపథ్యంలో భారీ భద్రతను ఏర్పాటుచేసిన అధికారులు.. ఆటోమేటిక్ నెంబరు ప్లేటు రికగ్నిషన్ టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నారు. దీని ద్వారా వాహనాల రియల్ టైమ్‌ను పరిశీలించవచ్చని అధికారులు తెలిపారు. అలాగే, యాంటీ-డ్రోన్ వ్యవస్థ, అండర్‌వాటర్ కెమెరాలను కూడా ఏర్పాటుచేసినట్టు మహాకుంభ సీనియర్ ఎస్పీ రాజేశ్ ద్వివేది అన్నారు.మరోవైపు, యాత్రికులు, భక్తులను కుంభ మేళాలకు తరలించేందుకు రైల్వే శాఖ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. 45 రోజులపాటు సాగే ఈ ఆధ్యాత్మిక వేడుకకు 13 వేల రైళ్లు నడపాలని రైల్వే నిర్ణయించింది. వీటిలో 10 వేలు రెగ్యులర్ సర్వీసులు కాగా.. 3 వేల ప్రత్యేక రైళ్లు ఉన్నాయి. మేళా జరగడానికి 2-3 రోజుల ముందు.. ఆ తర్వాత 2-3 రోజుల వరకు ప్రత్యేక రైళ్లు నడుస్తాయి.

# ఆర్టీసీ బస్సులో అనుమానంగా కనిపించిన బాక్స్.. తీసి చూస్తే కళ్లు జిగేల్, కళ్లుచెదిరేలా!



అమరావతి : అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన ఆర్టీసీ కండక్టర్ గిరిజమ్మ నిజాయితీని చాటుకున్నారు. ఓ వ్యక్తి ఆర్టీసీ బస్సులో రూ. 2.50 లక్షలు విలువ చేసే బంగారు గొలుసును పోగొట్టుకున్నారు. బస్సులో దొరికిన బంగారు గొలుసును నిజాయితీగా పోలీసులకు అప్పగించారు. ఆ గొలుసు తిరుపతి జిల్లా రంగంపేటకు చెందిన శివకుమార్‌ది గుర్తించి.. ఆయన్ను మదనపల్లెకు పిలిపించి బంగారు గొలుసును అప్పగించారు.. ఈ సందర్భంగా గిరిజమ్మ ఆమె నిజాయితీని అభినందించారు.నిత్యం లక్షలాదిమంది జనాలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. అయితే కొందరు మాత్రం హడావిడిలో డబ్బులు, బంగారం వంటి వాటిని అక్కడే వదిలేసి బస్సును దిగిపోతుంటారు. ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్లు, కండక్టర్లు వాటిని గుర్తించి జాగ్రత్త చేస్తున్నారు.. ఉన్నతాధికారులతో కలిసి తిరిగి వాటిని పోగొట్టుకున్నవారికి ఇచ్చేసి తమ నిజాయితీని చాటుకుంటున్నారు. తాజాగా అన్నమయ్య జిల్లాలో ఓ ఆర్టీసీ మహిళా కండక్టర్ నిజాయితీ చాటుకున్నారు. ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న బంగారు గొలుసును తిరిగి అందించి అందరి ప్రశంసలు అందుకున్నారు.ఈ నెల 4వ తేదీన తిరుపతి జిల్లా రంగంపేటకు చెందిన శివకుమార్ మదనపల్లె వెళ్లారు. అక్కడ స్థానికంగా ఓ జ్యువెలరీ షాపులో రూ.2.50లక్షలు విలువైన బంగారు గొలుసు తీసుకున్నారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో.. సాయంత్రం మదనపల్లె నుంచి తిరుపతికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులో బయల్దేరారు. ఆయన వెనుక సీటులో కూర్చున్నారు.. అయితే రంగంపేట దగ్గరకు బస్సు రాగానే.. హడావిడిలో శివకుమార్ గొలుసు ఉన్న బాక్సును తీసుకోకుండా బస్సు దిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఆ ఆర్టీసీ బస్సు తిరుపతిలో ప్రయాణికుల్ని దించిన తర్వాత.. మళ్లీ అక్కడి నుంచి ప్రయాణికులతో బయల్దేరి మదనపల్లెకు తిరిగి వచ్చింది. ఆర్టీసీ బస్సు దిగిన తర్వాత శివకుమార్‌కు బాక్సు మరిచిపోయిన విషయం గుర్తుకు వచ్చింది. వెంటనే శివకుమార్ అప్రమత్తమై.. తిరిగి మదనపల్లెకు వచ్చి టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే టూ టౌన్ సీఐ ఆదేశాలతో ఏఎస్ఐ రమణ ఆర్టీసీ బస్టాండులో ఆరా తీశారు. ఈ క్రమంలో బస్సు మహిళా కండక్టర్ గిరిజమ్మ బస్సులో చూడగా వెనుక సీటులో బంగారు గొలుసు ఉన్న బాక్సు ఉండటాన్ని గుర్తించారు. ఆమె నిజాయితీగా ఆ బాక్సును తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. శివకుమార్ దగ్గర ఉన్న పత్రాలను పరిశీలించి ఆయనకు గొలుసును తిరిగి అప్పగించారు. కండక్టర్ గిరిజమ్మ ఆర్టీసీ బస్సులో దొరికిన బంగారు గొలుసు ఉన్న బాక్సును నిజాయితీగా తీసుకొచ్చి ఇవ్వడంతో.. ఆమెను ఆర్టీసీ అధికారులు, పోలీసులు, బాధితుడు అభినందించారు.

# ఏపీలో తెల్లారే పింఛన్ ఇవ్వకపోతే ప్రపంచం తలకిందులవుతుందా.. వెంకట్రామిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు



అమరావతి : సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు ఏపీ గవర్నమెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి. కూటమి ప్రభుత్వం కొంతమంది ఉద్యోగులను టార్గెట్ చేసి వేధిస్తోందన్నారు.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం సంప్రదింపులు జరపాలన్నారు. సచివాలయ ఉద్యోగులు.. ప్రభుత్వ ఉద్యోగులేనని గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారో షెడ్యూల్ ఇవ్వాలన్నారు.ఏపీలో తెల్లవారే పింఛణ్ ఇవ్వకపోతే ఏమవుతుందని ప్రశ్నించారు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి. చీకట్లో తెల్లవారుజామునే గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులతో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి తలుపు తట్టి నిద్ర లేపి పంపిణీ చేయిస్తున్నారన్నారు. ఇంతకంటే దారుణం మరొకటి లేదని.. ఉద్యోగులకు అనుకూల వాతావరణం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మహిళా ఉద్యోగులు స్థానికంగా కాకుండా మరో ఊరిలో ఉంటే వారు ఎన్నిగంటలకు నిద్రలేచి రావాలో గమనించాలన్నారు. వేకువజా మున ప్రయాణం అంటే చాలా ప్రమాదకరం అన్నారు.వేకువజామున 5 గంటలకు ఇచ్చే పింఛన్.. 8 గంటలకు ఇస్తే నష్టం ఏముందని ప్రశ్నించారు వెంకట్రామిరెడ్డి. ఈ మూడు గంటల్లో పింఛన్ పంపిణీ చేయకపోతే ప్రపంచం తలకిందులవుతుందా అన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రాగానే ఐఆర్ ఇస్తామని చెప్పారని.. మరి ఈ నెలలో ఇస్తారా?.. ఏడాదా? చెప్పాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐఆర్‌ను సంక్రాంతి కానుకగా ఇవ్వాలని.. అంతేకాదు పెండింగ్ డీఏల్లో కనీసం ఒక్కటన్నా ఇవ్వాలని కోరారు వెంకట్రామిరెడ్డి.ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగులను ఎవరైనా ఇబ్బందులు పెడితే వారి పేర్లు రాసి పెట్టుకోవాలన్నారు వెంకట్రామిరెడ్డి. భవిష్యత్తులో అలాంటివారు తగిన మూల్యం చెల్లించుకుంటారని .. టీడీపీ కార్యకర్తలొస్తే టీ ఇచ్చి గౌరవంగా కూర్చోబెట్టి పనిచేసి పంపాలని మంత్రుల నుంచి హెచ్చరికలు వస్తున్నాయన్నారు. పనులు చేయకుంటే మీ సంగతి చూస్తామని హెచ్చరిస్తున్నారని.. సమీక్ష సమావేశాల్లో కిందిస్థాయి అధికారులను పై అధికారులు తిడుతున్నారని ఆరోపించారు. అయితే ఉద్యోగులను గౌరవించే చర్యలు ఎక్కడా కనిపించడం లేదని వ్యాఖ్యానించారు వెంకట్రామిరెడ్డి.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.. ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు వెంకట్రామిరెడ్డి. ఉద్యోగులకు ఇప్పటివరకు జీతాలు రాలేదని.. ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ఇస్తామని ఇవ్వలేదన్నారు.. అసలు కూటమి ప్రభుత్వం ఉద్యోగులను పట్టించుకోలేదని విమర్శించారు. అలాగే వాలంటీర్లకు నెలకు రూ.10 వేలు జీతం ఇస్తామని చెప్పి ఆ హామీని నెరవేర్చలేదన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులతో మూడు, నాలుగు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడు నెలల్లో ఉద్యోగులను పట్టించుకోలేదని.. కనీసం జీతాలు కూడా సరైన సమయంలో వేయటం లేదని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, పదోన్నతుల విషయంలో వేధింపులకు దిగుతున్నారని ఆరోపించారు వెంకట్రామిరెడ్డి. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి చేయడం లేదని.. వైద్యఆరోగ్యశాఖలో వెయ్యి మందిని ఉన్నపళంగా తొలగించా రన్నారు. ఇప్పటికే ఆ ఒత్తిడి తట్టుకోలేక నలుగురు ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని పెద్ద వాలంటీర్లుగా మార్చారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఉద్యోగుల కు షోకాజ్ నోటీసులు జారీ చేశారని.. ఆదివారం కూడా పని చేయమని నోటీసులు ఇవ్వడం చాలా దారణమన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్లేందుకు టికెట్లు దొరకలేదా.. మీకో శుభవార్త, వెంటనే బుక్ చేస్కోండి



అమరావతి :సంక్రాంతికి ఊరెళ్లేందుకు టికెట్ల దొరకని వారికి శుభవార్త. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని మరో 52 అదనపు రైళ్లను నడపనున్నట్లుగా దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. కాకినాడ, తిరుపతి, నర్సాపూర్, శ్రీకాకుళం ప్రాంతాలకు ఈ ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లుగా దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఆయా ప్రాంతాలకు 6 నుంచి 18వ తేదీ వరకు ఈ ట్రైన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సికింద్రాబాద్, చర్లపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్ల నుంచి ఈ రైళ్లు ప్రారంభమవుతాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణికులకు తీపికబురు.. సంక్రాంతికి వెళ్లే ప్రయాణికుల రద్దీతో మరో 52 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ నెల 6 నుంచి 18 వరకు ఈ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. చర్లపల్లి-తిరుపతి ప్రత్యేక రైళ్లు (07077, 02764) 6, 8, 11, 15 తేదీల్లో.. తిరుపతి-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు (07078, 02763) 7, 9, 12, 16 తేదీల్లో నడవనున్నాయి. ఈ నెల 13న వికారాబాద్-కాకినాడ, 14న కాకినాడ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. కాచిగూడ-తిరుపతి రైళ్లు (07655) 9, 16 తేదీల్లో.. తిరుపతి-కాచిగూడ రైళ్లు (07656) 10, 17 తేదీల్లో నడుస్తాయి.చర్లపల్లి-నర్సాపూర్ 11, 18 తేదీల్లో, నర్సాపూర్-చర్లపల్లి 12, 19 తేదీల్లో, సికింద్రాబాద్-కాకినాడ 12, 19 తేదీల్లో, కాకినాడ-సికింద్రాబాద్ 12, 19 తేదీల్లో, చర్లపల్లి-నర్సాపూర్ 7, 9, 13, 15, 17 తేదీల్లో, నర్సాపూర్-చర్లపల్లి 8, 10, 14, 16, 18 తేదీల్లో, చర్లపల్లి-కాకినాడ 8, 10, 12, 14 తేదీల్లో, కాకినాడ- ఓచర్లపల్లి 9, 11, 13, 15 తేదీల్లో, నాందేడ్-కాకినాడ 6, 13 తేదీల్లో, కాకినాడ-నాందేడ్ 7, 14 తేదీల్లో, చర్లపల్లి-శ్రీకాకుళం రోడ్ (ఆమదాల వలస) 9, 12, 14 తేదీల్లో, శ్రీకాకుళం రోడ్-చర్లపల్లి 10, 13, 15 తేదీల్లో, ఈ నెల 7న కాచిగూడ-శ్రీకాకుళం రోడ్, 8న శ్రీకాకుళం రోడ్-కాచిగూడ ప్రత్యేర రైళ్లు నడుస్తాయి. సంక్రాంతికి నడిచే చర్లపల్లి-తిరుపతి- చర్లపల్లి రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెన పల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా తిరుపతికి వెళతాయి. కాచిగూడ- తిరుపతి- కాచిగూడ రైళ్ల విషయానికి వస్తే.. మల్కాజ్‌గిరి, చర్లపల్లి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా తిరుపతి మధ్య నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్లన్నీ నేటి నుంచి ప్రారంభం కానున్న చర్లపల్లి కొత్త టెర్మినల్ నుంచి ప్రారంభమవుతాయి.ఈ ఏడాది సంక్రాంతి కోసం ఇప్పటికే 122 స్పెషల్ రైళ్లను సిద్ధం చేశారు. వాటికి అదనంగా మరో 60 రైళ్లు కూడా నడుపుతున్నారు. అంతేకాదు వీటితో పాటు మరో 90 పాసింగ్ త్రూ రైళ్లను పట్టాలెక్కిస్తున్నారు. ఈ సంక్రాంతికి పెరిగే రద్దీని దృష్టిలో పెట్టుకుని దాదాపు 160 నుంచి 170 రైళ్లను నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే సిద్ధమైంది. అవసరాన్ని బట్టి ఈ రైళ్ల సంఖ్యను పెంచుతాము అంటున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ప్రత్యేక రైళ్ల సంఖ్య పెరిగింది అంటున్నారు రైల్వే అధికారులు. ఈ రైళ్లకు నేటి నుంచి బుకింగ్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# కుప్పం కేంద్రంగా చంద్రబాబు కీలక నిర్ణయం..!



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజు నుంచి తన సొంత నియోజకవర్గం కుప్పంలో చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో 'స్వర్ణ కుప్పం' విజన్-2029' డాక్యుమెంట్?ను చంద్రబాబు విడుదల చేయనున్నారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం కానున్నా రు. పీఎం సూర్యఘర్ పథకం పైలెట్ ప్రాజెక్టు కుప్పంలో అమలు చేయనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో చంద్రబాబు కుప్పంకు కొత్త వరాలు ప్రకటించే అవకాశం ఉంది.

విజన్ ఆవిష్కరణ : కుప్పం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొంటున్నారు. సోమవారం ఉదయం 11.50 గంటలకు ద్రావిడ యూని వర్సిటీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారుల స్వాగతం అనంతరం మధ్యాహ్నం12.00 గంటలకు ద్రావిడ యూనివర్సిటీ ఆడిటోరియం చేరుకుని స్వర్ణ కుప్పం విజన్ 2029ను ఆవిష్కరిస్తారు. 2.25 గంటలకు కుప్పం మండలం నడిమూరు గ్రామం చేరుకుని సోలరైజేషన్‌ను ప్రారంభించి లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు సీగలపల్లి గ్రామం చేరుకుని ప్రకృతి వ్యవసాయ రైతులతో ముచ్చటిస్తారు.

పైలెట్ ప్రాజెక్టుగా : ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి ఇంటికీ సౌర పలకాలు అమర్చాలని నిర్ణయించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద కుప్పంలోని ప్రజలకు వంద శాతం రాయితీతో ప్రతి ఇంటికీ సౌర విద్యుత్తును అందించే పథకాన్ని ప్రారంభించనున్నారు. తాజాగా కుప్పం మండలం నడిమూరులో ఇళ్లపై సౌర పలకలు అమర్చడంతో వాటి వెలుగులు గ్రామంలో ప్రసరిస్తున్నాయి. నియోజకవర్గంలో ఉన్న అన్ని ఇళ్లకూ సౌర పరికరాలు అమర్చాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రకృతి వ్యవసాయం విజన్ డాక్యుమె ంట్‌ను ఆవిష్కరిస్తారు.

షెడ్యూల్ ఇలా : మంగళవారం ఉద యం 10. గంటలకు సీఎం చంద్రబాబు కుప్పం ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి బయలుదేరి కుప్పం తెలుగు దేశం పార్టీ ఆఫీస్ చేరుకుంటారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరణ కార్యక్రమం చేపడతారు. మధ్యా హ్నం12.20 గంటలకు కంగుంది గ్రామం చేరుకుని కీర్తిశేషులు శ్యామన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 1.20 గంటలకు కుప్పంలో ని ఎన్‌టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు వెళతారు. తర్వాత మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. ద్రవిడ యూనివర్సిటీలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి రాత్రికి అక్కడే బస చేస్తారు. 8వ తేదీ (బుధవారం) ఉదయం 8 గంటలకు కుప్పం నుంచి బయలుదేరి విశాఖకు వెళతారు.

# Vision for rural India

PM Modi hails rural resilience at Grameen Bharat Mahotsav; says rural prosperity is essential for national growth Prime Minister Narendra Modi delivered an inspiring address at the Grameen Bharat Mahotsav 2025, held in New Delhi, highlighting the transformative strides made in rural development. The event celebrated the resilience and progress of rural India under the theme "Building a Resilient Rural India for Viksit Bharat 2047"—a vision to make India a developed nation by its centenary year of independence. PM Modi emphasised that the government's intentions, policies and decisions are invigorating rural India with newfound energy. He highlighted significant achievements in healthcare, agriculture and basic infrastructure that have elevated the quality of life in villages and driven economic growth. Reflecting on India's response to the COVID-19 pandemic, he proudly noted how Indian villages defied global doubts by ensuring vaccine access to the last mile. He attributed this success to inclusive economic policies that cater to every section of society. Prime Minister Narendra Modi's address at the Grameen Bharat Mahotsav 2025 highlighted significant achievements in rural development, painting an optimistic picture of progress.While these strides are commendable, a closer examination reveals underlying challenges that must be addressed to ensure holistic and sustainable rural transformation. PM Modi emphasised healthcare advancements, noting the establishment of over 1.5 lakh Ayushman Arogya Mandirs and the growing reach of telemedicine in rural areas. These initiatives reflect substantial progress; however, challenges such as a shortage of trained healthcare professionals, limited infrastructure, and inconsistent internet access in remote villages continue to hinder equitable healthcare delivery. Agriculture has been a central focus of rural development efforts, with financial assistance under PM-KISAN and a significant increase in agricultural loans helping farmers enhance productivity. Yet, structural problems persist in the agrarian sector, including reliance on unpredictable monsoon, insufficient crop diversification and market volatility.

# Embracing your unique journey to success


This year, let's shift our focus inward, honour our unique paths and recognise the triumphs that shape who we are How often have you beaten yourself up saying you don't measure up to others in terms of skillsets and success? How often have you undervalued your accomplishments with a desultory wave of hand accompanied by a "Oh, this is something everyone does" or "I haven't done anything great"? Chances are that we have done it a greater number of times than what is good for our self-esteem and confidence.A student of mine recently approached me for a review of her college admission essay wherein she had not highlighted many of her strengths that could catch the attention of the admission officer. "Oh, ma'am, these are things everyone in our school does. This isn't anything extraordinary," she said. I sat her down and explained: "We aren't worried about what others are doing. Our focus should be on what we have done so far and how it has been of consequence to us and others."The biggest reason for our disenchantment with our lives in this pacy world is we often undermine our capabilities by trying to match them with others and trying to be one up over the rest. As long as we keep looking at others, we shall never be able to make the cut, which is completing a task to the best of our abilities, putting forth the best of our ideas as they emerge in our intellect and assessing their value not in terms of where you stand or what your ranking is in comparison, but giving ourselves due credit for the distance we have come given our specific challenges in life. No victory is small.To the little boy participating in a sack race at school, winning it or making it to the other end without stumbling should be an accomplishment. To a student who successfully makes a presentation in class, the comfort that she feels standing in front of a class and speaking about what she believes in is a success. To a speaker on the stage, the mere fact that she is doing something that many people dread to do and evokes a standing ovation is a matter of great pride. Every little step that takes us forward is significant, not when we think if we are unique by contrast with another, but by how far we have come from where we began.True growth is not a race gauged by how oth-




ers are performing but by the milestones, we cross on our journeys. Our fixation with comparison often blinds us to our progress. The yardstick of success is never universal—what feels ordinary to one could be an extraordinary triumph for another. Yet, we diminish our efforts simply because they don't mirror someone else's. We forget that personal achievements, however modest they seem, are stepping stones to greater accomplishments. The courage someone musters to speak in public for the first time, or the quiet resilience it takes to rise from personal setbacks—these are victories. They may not be headline-worthy, but they carry profound significance in shaping our character and our path forward.The mistake we often make is believing that success has a standard template. It doesn't. As we step into a new year, let us make a conscious choice—to shift the gaze inward, to honour our unique journeys, and to celebrate the progress we've made, however small it may appear.Let us define success not by comparisons but by the courage to keep going, the strength to rise after a fall, and the grace to applaud ourselves for showing up.You are enough. Your story matters. And your victories, no matter how quiet, deserve recognition. Here's to a year where we measure success by our growth, not by how we compare to others. Let those who conquer mountains do so with pride and let those who climb smaller hills find joy in reaching their summits. And for those who can climb neither—whether by circumstance or choice—let their strength shine in being the cheerleaders who uplift others on their journeys.

# God is The Sole Controller

Logic, practicality and experience point to the necessity of a singular, omnipotent force governing all Imagine there being more than one controller of the Creation. They disagree on some matters and are not able to resolve them. What kind of chaos will result? Therefore, there being more than one controller is illogical, impractical and unimaginable. And this reality rules out all small controllers, as we imagine ourselves to be. Don't we all feel that we control something or another? Do we? These examples should provide the answer. There is a huge corporation, which employs thousands of people worldwide. Its owner has a say over who is used and at what level.This is fine till something like a COVID-19 pandemic hits. There are lockdowns, quarantines and other social restrictions. This affects the working of the corporation. What about the so-called controller? He is under quarantine. Another example is of a president of a big country. He is puffed up by the power he enjoys. Unfortunately, he is assassinated. The assassin had control



over his life, and this assassin was hanged. Who controlled what?Let me take a common household. The man of the house making most decisions about the household may feel that he is a controller. What happens when the lady of the house opposes him on some issue? Where did the control go? We must understand that making decisions is not controlling anything because that would require controlling results. A team leader can make decisions on behalf of his team but he, himself, is controlled by circumstances. The only entity, who can ensure some result every time is God only, and no one else, now or ever. Having understood that God is the whole and sole controller, let us understand how He manages it. The control is exercised through the 'Karmaphala Principle', which is just and according to the highest religious principles ('with – the Bhagavad Geeta 18.78), which is 'dharma'. Briefly, it is 'what you sow is what you reap.' Isn't that fair? No one can complain, and no one escapes punishment either, death notwithstanding.Many engage in wrongful acts hoping to get away from punishment from man-made laws, but in God's control, no one does. Similarly, rewards are forever coming, as decided by the Divine Authority, which works under the superintendence of God. Similarly, God has empowered the material nature to give birth to the world along with moving and stationary objects. And on account of this, the world goes on. (The Bhagavad-Geeta 9.10) Questions are raised about God's fairness and the System set by Him not being just. It is not true, which will be clear from the following examples. How was Hiroshima wiped out? Why were so many women and children killed or maimed? Surely, many must have been innocent.The answer is very simple. All those born there were destined to be hurt in that fashion. Only those, who had bad karmapahalas coming to fruition were born there. Doesn't the divine authority have control over who would be born where? They have complete control and they also know the future.Accordingly, they manage the Creation. Another instance could be of an infant dying soon after birth. Could we know that this soul had punishment coming for the heinous crime he had committed in his previous life; he had forced his wife to abort because the child was a girl? I am speculating, but that could be a reason. All souls are relocated after death. Where they will go will depend on many factors. Only God knows!

# Bhagwat champions unity as the path to India's Vishavguru vision

Highlighting the risks posed by divisive narratives such as 'Mandir-Masjid' disputes, Mohan Bhagwat stresses the importance of embracing India's pluralistic identity Delivering a Sahjeevan Vyakhyanmala series lecture on the topic, India—the Vishavguru, the RSS chief Mohan Bhagwat expressed his concern over the recent upsurge of 'Mandir-Masjid' disputes and pointed out: "After Ram Mandir, some think they can become leaders of Hindus by raking up similar issues in new places". Rejecting the practice, he said, "This is not acceptable." Echoing his comment on Gyanvapi Masjid that "We look for a Shivling beneath every mosque," implying that we should not, he cautioned: "The days of hegemony are gone," and that now "People choose their representatives, who run the government." Questioning the "language of dominance," he acknowledged the pluralistic nature of Indian society, where 'tradition' allows people to live in harmony while following their respective faiths. Drawing a comparison of India with the world, where similarity is the principle of unity, for India, he said, "Diversity is an ornament of unity, and we should respect and accept it."Rejecting hatred, malice, enmity, and suspicion daily under the burden of the past, he ruled out the 'majority-minority' binary and emphasised, "Everyone is equal here." To be a Vishavguru, India should be a nation of people who can rise above caste and religious differences. By what he has said, Bhagwat has targeted more than one point while acknowledging the reality of about 200 million Muslims besides the Christians, Sikhs, and others in India, on the one hand, and the geopolitical realities, on the other. If that is so, then the word 'Hindu' needs to be accepted as an Arabic-Persian cognate of the Sanskrit 'Sindu' and 'Hindustan' as a reference to the land of Hindus, i.e., the people living beyond the river Sindu, but not a place of and for the people of a specific religion. The historical chronicles state that the river 'Sindu' was pronounced as 'Indus' by the Greeks and 'Al-Hind,' which later became 'Hinds' or 'Hindus' by the Arabic Iranians.The Greeks called 'the land of Indus' India, while the Arabic-speaking people called the region 'Hindustan.' It was a reference to the geographical region of old Punjab. The land of Hindus i.e. the people of river Sindu, called Hindustan or India in the above sense, is a land of several religious faiths, such as Shaivism, Buddhism, Jainism, and Sikhism, besides the principles of ancient Vedas and Puranas, and the word 'Hindu' has been a geographic and a cultural identifier to distinguish between the indigenous people and others who came as traders or invaders, like Muslims, Christians, and Jews, etc., at the initial stages of their entry into the region; the distinction, however, did not mean religious opposition.It only acted as an identifying communicative 'sign': for communication is organised on two axes: the axis of similarities and the axis of differences. The people from the 'other' lands gradually became the people of the land called Hindustan, or India, settling permanently and adding to the diversities on the land of the river Sindhu.Since there is no definite founder and no single holy text to establish a religion called 'Hinduism,' it remains only a set of socio-cultural practices while the people practice a variety of their respective religious worship.The words 'Hindu' and 'Hindustan' have remained signifiers for the geographic-cultural practices until projected as a religious and national identifier in the early twentieth century in opposition to the colonial rule and in reaction to the Khilafat Movement by the Muslims in support of the Turkish Ottoman Sultan during the freedom movement of India.The Indian national identity was codified by a section of people as a Hindu national religious identity and an Islamic national identity, dividing the people on religious lines. The division was perpetrated by the colonial British in more than one way, leading to the partition of India.Since 1947, free India has been a sovereign state nation, though it should have been a state of cultural nations politically united as a federal political state, settling the issue of religious nations forever. Yet India has stood the test of its unity in diversity with some collisions on the sidelines.The internal dynamism of society and state is its continued collision and cohesion in their weaving: the more complex a society or a state is, the higher its level of collision-cohesion dynamics. For the well-being of the land and its population, the political drivers must turn the power to strengthen 'diversity' against the 'forced homogeneity' as a principle of organisation. But with the rising assertion of Hindu religious identity and a Hindu nation-state over Hindu geographic-cultural identity juxtaposing with the recent upsurge in 'Mandir-Masjid' controversies, rightly perceived by Mohan Bhagwat, the danger to the unity and cohesion is more imminent than not.The sooner the ideologues of identities understand it, the better it is for the people living together for centuries. Mohan Bhagwat seems to have realized it, and rightly so, he has underplayed the slogan—'one nation, one people'—stating', "Without Muslims, Hindutava is incomplete": Hindus and Muslims are different but complementary. Hindustan, or India, or Bharat, is a land of diversities, and only by choice of the ideology and practice of inclusion, it can become Vishavguru.To be the Vishavguru is to experience and accommodate more diversity.The Vishav, i.e., the universe, is organized into networks of similarities and differences, yet the precursor of life on earth is the 'difference' that engenders diversity. Mohan Bhagwat's nuanced remarks underscore the importance of unity amidst diversity in India's journey toward becoming a Vishavguru. Acknowledging India's pluralistic fabric, he emphasised harmony over divisive narratives like 'Mandir-Masjid' disputes and rejected notions of religious hegemony. Bhagwat traced the historical and cultural origins of terms like 'Hindu' and 'Hindustan,' advocating for their geographic and cultural significance rather than a singular religious identity. He urged political and social leaders to strengthen diversity as a foundation for national cohesion. By embracing inclusion and mutual respect, India can truly embody the universal ideals required to be a global guide and leader.Highlighting the risks posed by divisive narratives such as 'Mandir-Masjid' disputes, Mohan Bhagwat stresses the importance of embracing India's pluralistic identity Delivering a Sahjeevan Vyakhyanmala series lecture on the topic, India—the Vishavguru, the RSS chief Mohan Bhagwat expressed his concern over the recent upsurge of 'Mandir-Masjid' disputes and pointed out: "After Ram Mandir, some think they can become leaders of Hindus by raking up similar issues in new places". Rejecting the practice, he said, "This is not acceptable." Echoing his comment on Gyanvapi Masjid that "We look for a Shivling beneath every mosque," implying that we should not, he cautioned: "The days of hegemony are gone," and that now "People choose their representatives, who run the government." Questioning the "language of dominance," he acknowledged the pluralistic nature of Indian society, where 'tradition' allows people to live in harmony while following their respective faiths. Drawing a comparison of India with the world, where similarity is the principle of unity, for India, he said, "Diversity is an ornament of unity, and we should respect and accept it."Rejecting hatred, malice, enmity, and suspicion daily under the burden of the past, he ruled out the 'majority-minority' binary and emphasised, "Everyone is equal here." To be a Vishavguru, India should be a nation of people who can rise above caste and religious differences. By what he has said, Bhagwat has targeted more than one point while acknowledging the reality of about 200 million Muslims besides the Christians, Sikhs, and others in India, on the one hand, and the geopolitical realities, on the other. If that is so, then the word 'Hindu' needs to be accepted as an Arabic-Persian cognate of the Sanskrit 'Sindu' and 'Hindustan' as a reference to the land of Hindus, i.e., the people living beyond the river Sindu, but not a place of and for the people of a specific religion. The historical chronicles state that the river 'Sindu' was pronounced as 'Indus' by the Greeks and 'Al-Hind,' which later became 'Hinds' or 'Hindus' by the Arabic Iranians.The Greeks called 'the land of Indus' India, while the Arabic-speaking people called the region 'Hindustan.' It was a reference to the geographical region of old Punjab. The land of Hindus i.e. the people of river Sindu, called Hindustan or India in the above sense, is a land of several religious faiths, such as Shaivism, Buddhism, Jainism, and Sikhism, besides the principles of ancient Vedas and Puranas, and the word 'Hindu' has been a geographic and a cultur-


# Harmony: A prerequisite for national unity

The resurgence of communal discord calls for urgent reflection and action. It is time to expose the forces that exploit differences for personal gainThe global communal ecosphere is showing change for the worse. The word communal here connotes and covers ethnic, racial, religious and sectarian communities. The last seven decades since 1950 have not seen very many episodes of communal conflict or conflagration in the global society. After the terrible death and destruction wrought by the Second World War (1939-1945) and the horrible communal riots following the partition of India into two independent states, episodes of communal violence have been relatively less compared to that in earlier periods of world history. Of late, the world is riven by acrimony and wars at multiple locations and communally divisive sentiments across global societies appear to be rising again. It seems that during the above period, the sentiments of mutual hatred and antipathy among certain global communities remained suppressed, only to resurface now.It is time to review and relook at the elements that go into building and strengthening communal harmony. With the world in the terrible throes of wars at several locations, it is perhaps time to strengthen communal harmony and amity globally, particularly in our society and not to allow it to be undermined. History has been written largely by the conquerors of countries and the governing elite. We often do not have true accounts of history do not read true history or otherwise are inclined to interpret facts wrongly, driven by our deep-seated prejudices.If we look closely at the picture and analyse it dispassionately, we shall find that it is generally the politicians and rulers who incited communal violence for their own selfish needs or vile vested interests. Often, these acts of incitement are obscured through disinformation campaigns.There are cultural and ideological differences between communities. What to talk of mainstream religions like Hinduism, Islam, Christianity or Buddhism, there are major and minor variants of these religions and sub-ideological sects whose number touches almost three thousand. They all have major or minor ideological differences. Notwithstanding the many differing and dissonant injunctions of their scriptural texts, peace and harmony are basic to the progress and prosperity of citizens in every country, and every society and they are dear to all human individuals. That is why there are constitutions, laws and regulations in every country for proper governance that incorporates the functional upholding of universal peace promoting human values of justice and equality. Hence, we need to expose the machinations of the political



elite to strengthen communal harmony in today's world. In the context of the current global scenario, the incidence of violence against Hindus in Pakistan or Bangladesh is more because of mischief and misdeeds of the ruling elite.During the colonial period in India, communal riots were frequently triggered by politicians or the governing elite. In our country with a population of 145 crore, nearly 21 crore are Muslims. They have been a part and parcel of our society for ages. We need to better integrate them, not appease them for petty political gains. The need of the hour is ideological realignment.And we should quickly brace ourselves for it. Let us not allow the demolition or destruction of religious buildings anywhere, but build monuments of universal, secular and humanistic culture to promote communal harmony. Let us build buildings and institutions that bind humans, not separate them. Let us educate global humans on the eternal metaphysical truths that apply to all, everywhere. Let us awaken humanity to the threads of universal knowledge about the Creator, creation and their relationship.Bharat has been the cradle of human civilisation because the divine knowledge emanating from the one Creator was revealed in this land to sages at the dawn of civilization. That core knowledge enshrined in the divine scriptures Vedas and ideology based on that needs resurrection today. Humans can live sensibly and peacefully for ages if they wish to.Only they need to be aligned with universal Dharma. Man-made sects separate; universal Dharma (righteousness) unites—because the latter comes from the omniscient Creator of all humans. When we talk of Sanatan as the religion of the inhabitants of Bharat, we refer to the above said broad-based, universal and eternal religion of humanity that transcends caste, creed, ethnicity and sect. Sanatan Dharma is the prescribed code of living handed down to the earliest humans by the Creator. Let us strengthen adherence to that eternal code of living expected from humans by the one master of the Universe whose subjects we all are. Let us focus on the common, positive strands of ideology that exist in various mainstream religions and let us deliberate on the ideological strands that are dissonant with the universal Sanatan Dharma.Let us not mix religion with politics; rather let us give politics a more humanistic complexion. That is what is required today. We Indians are in the process of nation rebuilding after centuries of lying low due to depredation by foreign invaders. Now is the time for fast-track progress and we must beware of nefarious designs of foreign powers to create impediments to our progress.We should try to reform our political and legal institutions to make them truly secular and democratic. Let us make our national fabric strong, placing it above caste, creed, faith or religion. At the same time, we should strive to dissolve our ideological differences in the bright shining light of Sanatan Vedic Dharma which has been the beacon of guiding light of all humanity for eons since the dawn of civilisation.







## రోహిత్, కోహ్లీ భవిష్యత్తుపై గంభీర్ సంచలన ప్రకటన



అనుకున్నదే జరిగింది. కీలకమైన ఐదో టెస్ట్‌లో టీమిండియా ఘోరంగా ఓడిపోయింది. సిడ్నీ వేదికగా జరిగిన ఐదో టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు ఘోర పరాజయన్ని మూటగట్టుకుంది. ఫలితంగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌ను 1-3తో కోల్పోయింది. ఈ ఓటమితో భారత జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్ నుంచి అధికారికంగా తప్పుకుంది. ఈ సిరీస్‌లో ఒకరిద్దరు మినహా మిగిలిన ఆటగాళ్లు తేలిపోతున్నారు. ఇందులో కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్‌మెన్ కోహ్లీ కూడా ఉన్నారు.కెప్టెన్ రోహిత్ శర్మ ఐదో టెస్ట్ నుంచి తప్పుకోగా, సిడ్నీ టెస్ట్‌లో కోహ్లీ ఘోరంగా ఫెయిల్ అయ్యాడు. ఫాంలో లేనని చెప్పి, కెప్టెన్ రోహిత్ శర్మ ఐదో టెస్ట్ నుంచి తప్పుకున్నాడు. ఇదే టెస్ట్‌లో కోహ్లీ ఘోరంగా విఫలం అయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 17 పరుగులు చేసిన కోహ్లీ, కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 6 పరుగులకే పెవిలియన్ చేరి జట్టును మరింత కష్టాల్లోకి నెట్టాడు. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రదర్శన చాలా నిరాశపరిచింది. వీరిద్దరూ తమ స్థాయికి తగ్గట్టు బ్యాటింగ్ చేయలేదు.దీంతో భారత జట్టు భారీ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. అలాగే, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని చేజార్చుకు ంది. తమ ప్రదర్శనతో ఈ సీనియర్ ఆటగాళ్లు జట్టుకు భారంగా మా రుతున్నారు. తాజాగా వీరిద్దరి భవిష్యత్తుపై కోచ్ గంభీర్ కీలక కామెంట్స్ చేశారు. గంభీర్ మాట్లాడుతూ.. ఐదు నెలల తర్వాత టీమిండియా టెస్ట్ సిరీస్ ఆడనుందని గంభీర్ తెలిపారు.ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఆ పర్యటనలో చాలా విషయాలు మారవచ్చని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఈలోపు రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ గురించి మాట్లాడటం చాలా తొందరగా పడడమే అవుతుందని కోచ్ గంభీర్ అభిప్రాయపడ్డారు. ఐదు నెలల తర్వాత జట్టులో చాలా మార్పులు , చేర్పులు ఉండవచ్చంటూ గంభీర్ హింట్ ఇచ్చారు. ఐదు నెలల తర్వాత టీమిండియా ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఇంగ్లండ్ టూర్ ముందు ఈ విషయాలను చూద్దామంటూ గంభీర్ చెప్పుకొచ్చాడు. దీంతో రోహిత్, కోహ్లీ కెరీర్లకు ముగింపు పలికినట్టే అని అంతా అభిప్రాయపడుతున్నారు.

## ప్రసిద్ధ్ కృష్ణ రేర్ ఫీట్ - మొదటి బౌలర్‌గా రికార్డు..!



సిడ్నీ టెస్టు లో ఓటమితో టీమిండియా ఆసీస్ టూర్ ముగించింది. చివరి టెస్టులో ఎన్నో అంచనా ల నడుమ మూడో రోజునే ఫలితం వచ్చింది. టీమిండియాలో ప్రధాన బ్యాటర్ల వైఫల్యం ఈ మ్యాచ్ లో ఓటమికి అసలు కారణంగా నిలిచింది. రోహిత్ స్థానంలో బూమ్రా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినా.. వెన్ను సమస్యతో రెండో ఇన్నింగ్స్ బౌలింగ్ కు బూమ్రా దూరంగా ఉన్నాడు. కోహ్లీ కెప్టెన్సీ చేసినా.. సులువుగా ఆసీస్ బ్యాటర్లు విజయం లక్ష్యం చేధించారు. కాగా, ఈ టెస్టులో ప్రసిద్ధ్‌కృష్ణ అరుదైన ఫీట్ సాధించి.. తొలి బౌలర్ గా నిలిచారు.

**అరుదైన ఫీట్** :సిడ్నీ టెస్టులో ఓటమితో టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్ పోరాటం నుంచి వైదొలిగింది. టెస్టు ర్యాంకింగ్స్ లోనూ దిగజారింది. ప్రధాన బ్యాటర్లు ఎక్కడా కనీస సామర్థ్యం నిరూపించుకోలేక పోయారు. టెయిల్ ఎండర్లు చేసిన పోరాటం కూడా చేయలేక చేతులెత్తేసారు. ఇక, సిరీస్ ను ఆసీస్ కైవసం చేసుకుంది. కాగా, ఈ అయిదో టెస్టుతో టీం ఇండియా యంగ్ పేసర్ ప్రసిద్ధ్?కృష్ణ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. టెస్టు కేరీర్ లో 9999 పరుగుల వద్ద ఒక బ్యాటర్ ను అవుట్ చేసిన తొలి బౌలర్ గా నిలిచాడు. గతంలో సౌతాఫ్రికా బౌలర్ జాక్వస్ కల్లీస్ చేతిలో ఇదే విధంగా శ్రీలంక

**ప్రసిద్ధ్‌కృష్ణ రికార్డు** :అదే విధంగా 9,990 నుంచి పది వేల పరుగులు చేసే వేళ విండీస్ దిగ్గజం బ్రియాన్ లారా రెండు సార్లు అవుట్ అయ్యాడు. ఇప్పుడు సిడ్నీ టెస్టులో ఆసీస్ బ్యాటర్ స్మిత్ 10 వేల పరుగులు చేయటా నికి కేవలం ఒక్క పరుగు అవసరం అయిన వేళ ప్రసిద్ధ్?కృష్ణ బౌలింగ్ లో అవుట్ అయ్యాడు. ఇక, ఇప్పుడు స్మిత్ పది వేల పరుగులు పూర్తి చేయటానికి శ్రీలంక పర్యటన వరకు వేచి చూడాల్సిందే. ఆసీస్ నుంచి రికీ పాంటింగ్, అలన్ బోర్డర్, స్టీవ్ వా తర్వాత 10వేల టెస్టు పరుగులు చేసిన నాలుగో ఆసీస్ బ్యాటర్?గా నిలుస్తాడు. స్మిత్ ను అరెస్ట్ చేయటంతో ప్రసిద్ధ్?కృష్ణ పేరిట కొత్త రికార్డు నమోదైంది.

# యష్ టాక్సిక్ అప్డేట్.. మళ్ళీ అదే కలరింగ్




'కేజీఎఫ్' సిరీస్ తో దేశ వ్యాప్తంగా పాపులారిటీ సొంతం చేసుకున్న రాకింగ్ స్టార్ యష్ ప్రస్తుతం గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో 'టాక్సిక్' మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. మాఫియా బ్యాక్ డ్రాప్ కథాంశంతోనే ఈ మూవీ ఉండబోతోందని ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్స్ కీలక పాత్రలలో నటించారు.ఇదిలా ఉంటే కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గానే నిర్మిస్తోంది. మలయాళీలో మంచి టాలెంటెడ్ డైరెక్టర్ గా ప్రూవ్ చేసుకున్న గీతూ మోహన్ దాస్ ఈ 'టాక్సిక్' మూవీతో పాన్ ఇండియా లెవల్ లో తన ఇమేజ్ ని నిరూపించుకోవాలని అనుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీ నుంచి క్రేజీ అప్డేట్ రాబోతోంది.ఈ విషయాన్ని రాకింగ్ స్టార్ యష్ ఒక అప్డేట్ ఇచ్చారు. జనవరి 8న 10 గంటల 25 నిమిషాలకి సినిమా నుంచి అప్డేట్ రాబోతోందని పోస్టర్ తో కన్ఫర్మ్ చేశారు. ఈ పోస్టర్ లో పాతకాలం నాటు కారు ముందు యష్ క్యాప్ పెట్టుకొని నిలబడి స్టలిష్ గా సిగార్ కాలుస్తూ ఉన్నాడు. ఈ లుక్ చూస్తుంటే 'కేజీఎఫ్' తరహాలోనే ఇందులో కూడా రాకింగ్ స్టార్ పవర్ ఫుల్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నాడని అర్ధమవుతోంది.రాకింగ్ స్టార్ అభిమానులు ఈ అప్డేట్ ఏంటా అనేది తెలుసుకోవాలనే క్యూరియాసిటీతో ఉన్నారు. టీజర్ రిలీజ్ అవుతుందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. లేదంటే ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేసే ఛాన్స్ ఉందని అనుకుంటున్నారు. ఏది ఏమైనా చాలా కాలం తర్వాత యష్ కొత్త సినిమాకి సంబంధించిన టాక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ చిత్రంలో యష్ కి జోడీగా కియారా అద్వానీ నటిస్తోంది. ఆమెకిదే మొదటి కన్నడ సినిమా కావడం విశేషం. ఇక హ్యూమా ఖురేషి ఈ చిత్రంలో యష్ అక్కగా కనిపించబోతోందంట. సిస్టర్ సెంటిమెంట్ ఈ చిత్రంలో హైలైట్ గా ఉండబోతోందని అనుకుంటున్నారు. 'కేజీఎఫ్ 2' తర్వాత చాలా గ్యాప్ తీసుకొని యష్ చేస్తోన్న మూవీ కావడం ఈ 'టాక్సిక్' అప్డేట్ కోసం దేశ వ్యాప్తంగా ప్రేక్షకులు వెయిట్ చేస్తున్నారు. మరి ఈ అప్డేట్ ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సాయి పల్లవి మ్యాజిక్ అంటే ఇదే..!



డ్యాన్స్ కూడా నటించడం లో భాగమే అని కొందరు కథానాయికలను చూస్తే అర్ధమవుతుంది. అందులో ముఖ్యంగా సాయి పల్లవి లాంటి వారిని చూస్తే అది నిజమే అనిపిస్తుంది. తన సహజ నటనతో ఆకట్టుకుంటూ యూత్ ఆడియన్స్ మనసులు కొల్లగొట్టేస్తున్న అమ్మడు డ్యాన్సుల్లో కూడా అదరగొట్టేస్తుంది. సాయి పల్లవి సినిమాలో ఉంది అంటే ఒక సూపర్ డ్యాన్స్ సాంగ్ ఉండాల్సిందే. అలాంటి క్రేజ్ తెచ్చుకున్న అమ్మడు ఎప్పటికప్పుడు తన మార్క్ చూపిస్తూ వస్తుంది. లేటెస్ట్ గా నాగ చైతన్య తండేల్ సినిమాలో నమ శివాయ సాంగ్ తో మరోసారి దుమ్ము దులిపేసింది.అసలే పూనకాలు తెప్పించే సాంగ్.. అందులో సాయి పల్లవి డ్యాన్స్.. ఇంకేం కావాలి చెప్పండి. తన ప్రత్యేకమైన డ్యాన్స్ పర్ఫార్మెన్స్ తో సాయి పల్లవి చేసే మ్యాజిక్ నెక్ట్ లెవెల్ లో ఉంటుంది. తండేల్ లో నమ శివాయ సాంగ్ చూస్తే అది నిజమే అనిపిస్తుంది. నమ శివాయ సాంగ్ లో దేవి మ్యూజిక్ తో రెచ్చిపోతే ఆ సంగీతానికి సాయి పల్లవి డ్యాన్స్ తో అదరగొట్టేసింది. ఈ ఒక్క సాంగ్ అది కూడా సాయి పల్లవి డ్యాన్స్ చూసేందుకైనా రిపీటెడ్ ఆడియన్స్ వస్తారనిపించేలా అమ్మడి పర్ఫార్మెన్స్ ఉంది.ఈ మధ్య సినిమాలో ఏదైనా ఒక హైలెటెడ్ బ్లాక్ ఉంటే చాలు సినిమా సూపర్ హిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో తండేల్ సినిమాలో ఈ శివయ్య సాంగ్ ఫ్యాన్స్ కి కామన్ ఆడియన్స్ కి ఫుల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. ఆల్రెడీ తండేల్ సినిమా నుంచి వచ్చిన బుజ్జి తల్లి సాంగ్ చార్ట్ బస్టర్ కాగా మళ్లీ నమ శివాయ సాంగ్ మరో సూపర్ హిట్ సాంగ్ గా నిలిచింది. చందు మొండేటి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో నాగ చైతన్య కూడా కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇస్తున్నట్టు అనిపిస్తుంది.సాయి పల్లవిని మ్యాచ్ చేస్తూ డ్యాన్స్ చేయడం అన్నది మామూలు విషయం కాదు. అందులో చైతన్య కూడా చాలా కష్టపడినట్టు అనిపిస్తుంది. ఆల్రెడీ బుజ్జి తల్లి సాంగ్ తో తండేల్ మీద ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడగా ఇప్పుడు ఈ సాంగ్ ని కూడా దేవి శ్రీ తన విజృంభన చూపించాడు. సో రిలీజ్ కు ముందే సాంగ్స్ తోనే తండేల్ అదరగొట్టేస్తుండగా ఇక సినిమా రిలీజ్ అయితే రికార్డులకు కేరాఫ్ అడ్రస్ గా మారేలా ఉంది. నమ శివాయ సాంగ్ తో తండేల్ వైబ్ డబుల్ అయ్యింది. శివరాత్రికి సినిమా వస్తుండగా బ్లాక్ బస్టర్ పక్కా అన్నట్టుగా అక్కినేని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు.

# నందమూరి హీరో పై కన్నేసిన హరీష్ శంకర్?



టాలీవుడ్ డైరెక్టర్ హరీష్ శంకర్ రీసెంట్ గా మిస్టర్ బచ్చన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మాస్ మహారాజా రవితేజ నటించిన ఆ మూవీ.. అంచనాలను అందుకోలేక డిజాస్టర్ గా మారింది. బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ రైడ్ రీమేక్ గా వచ్చిన ఆ సినిమాతో నిరాశపరిచిన హరీష్ శంకర్.. ఇప్పుడు పవన్ కల్యాణ్ కోసం వెయిట్ చేస్తున్నారు.పవన్, హరీష్ కాంబోలో ఇప్పటికే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ స్టార్ట్ అయిన విషయం తెలిసిందే. కొంత షూటింగ్ పార్ట్ జరగ్గా.. పవన్ రాజకీయాలతో బిజీగా మారడం వల్ల మూవీ హొల్డ్ లోకి వెళ్ళిపోయింది. ఇప్పుడు పవన్ తన టైమ్ చూసుకుని సినిమాలు పూర్తి చేస్తున్నారు. హరిహర వీరమల్లు, ఓజీ కంప్లీట్ అయ్యాక ఉస్తాద్ సెట్స్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు.అయితే రీసెంట్ గా ఉస్తాద్ భగత్ సింగ్ స్క్రిప్ట్ లో మార్పులు చేర్పులు చేసినట్లు టాక్ వినిపించింది. టోటల్ బౌండ్ స్క్రిప్ట్ ఇప్పుడు సిద్ధమైనట్లు సమాచారం. కాగా, అదే సమయంలో రామ్ పోతినేని కోసం ట్రై చేశాడు. కానీ ఎందుకో ఆ కాంబో సెట్టవ్వలేదు. ఇక లేటెస్ట్ గా సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ కోసం హరీష్ శంకర్ స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నట్లు కూడా సమాచారం.ఎప్పటి నుంచో బాలకృష్ణ, హరీష్ శంకర్ కాంబోలో మూవీ రానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కర్ణాటకకు చెందిన కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ.. భారీగా ప్రొడ్యూస్ చేయనుందని తొలుత టాక్ వినిపించింది. ఆ తర్వాత గతేడాది వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయిన మలయాళం మూవీ ఆవేశం రీమేక్ ను బాలయ్యతో హరీష్ చేస్తారని ప్రచారం జరిగింది.ఆవేశంలో ఫహాద్ ఫాజిల్ చేసిన క్యారెక్టర్ ను తెలుగులో చేయగలిగే హీరో బాలకృష్ణ మాత్రమేనని అభిప్రాయాలు సోషల్ మీడియాలో గట్టిగా వినిపించాయి. హరీష్ శంకర్ సరైన విధంగా డైరెక్ట్ చేయగలరని అంతా అన్నారు. కానీ దానిపై ఎలాంటి అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. ఇప్పుడు మాత్రం హరీష్ ఓ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.యంగ్ ప్రొడ్యూసర్ నాగవంశీ ఆ సినిమాను నిర్మించేందుకు రెడీ అయ్యారట. ఇటీవల చర్చలు కూడా జరిగాయని సమాచారం. హరీష్ తన స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యాక.. బాలయ్యకు స్టోరీ మొత్తం నెరేట్ చేయనున్నారని తెలుస్తోంది. ఆ తర్వాత అధికారిక ప్రకటన రానుందని వినికిడి. మరి బాలయ్య, హరీష్ కాంబోలో సినిమా అనౌన్స్మెంట్ ఎప్పుడు వస్తుందో వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM